Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699


అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 158 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 30 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

# 2025లో కూటమి ప్రభుత్వ విజయాలు

**అమరావతి, (రాజధాని వార్తలు):** 1. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్. 2. తల్లికి వందనం : రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం. 3. స్త్రీ శక్తి : ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం. 4. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం. 5. అన్నదాత సుఖీభవ : 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ. 6. దీపం-2 : ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ. 7. ఎన్టీఆర్ భరోసా : ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం... ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు. 8. మత్స్యకార భరోసా : ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు. 9. నేతన్నలకు ఉచిత విద్యుత్ : మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. 10. ఆటో డ్రైవర్ల సేవలో : ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి. 11. అన్నా క్యాంటిన్ : 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వరకు 4 కోట్ల భోజనాలు. 12. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు. 13. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు. 14. ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం. 15. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు. 16. ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు. 17. పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు -నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు. 18. జూనియర్ లాయర్లకు




రూ.10,000 గౌరవ వేతనం - మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ. 19. మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ. 20. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు. 21. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు - బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు. 22. దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతీ నెల 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'. డోర్ టు డోర్ కలెక్షన్. 23. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం. 24. కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు. 25. సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు. 26. 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు. 27. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్. 28. విశాఖ ఐటీ హబ్, గూగుల్ - రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన. 29. క్వాంటం వ్యాలీకి తొలి అడుగు, అమరావతి పనులు వేగవంతం. 30. తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు. 31. విశాఖలో యోగాంధ్ర నిర్వహణ.., కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్. 32. పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు 33. గాడిలో పంచాయతీరాజ్ వ్యవస్థ. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం. 34. రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం. 35. అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్. 36. పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల, 95 సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ. 37. రాష్ట్రానికి కుంకీ ఏనుగులు. ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు. రూ.3,050 కోట్లతో ప్రాజెక్ట్‌కు రూపకల్పన, 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యం. 38.100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ - చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగునీరు. 39. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు. 40. పోలవరం పనుల్లో పురోగతి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు- వేగంగా వెలిగొండ పనులు. 41. రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ. 42. మార్కెట్ ఇంటర్వెన్షన్ - పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం. 43. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం.... పెరిగిన మూలధన వ్యయం. 44. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు, రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు, నాలా చట్టం రద్దు. 45. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి. 46. గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో... డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ. 47. విద్యా వ్యవస్థలో పెనుమార్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్. 48. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు. 49. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా 'ముస్తాబు' కార్యక్రమం. 50. గాడిన పడిన విద్యుత్ రంగం - ట్రూ డౌన్ కు అంకురార్పణ. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా కార్యాచరణ... ప్రస్తుతం ఉన్న యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు. 51. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు. 52. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ - బీసీలకు రూ.20 వేల అదనపు సాయం. 53. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టాం, ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు. 54. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4. 55. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి. 56. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి దక్కిన చోటు- విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు. 57. కేంద్రంతో సమన్వయం, దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, మోదీ గారి సహకారం. 58. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు - స్టీల్ ప్లాంట్ కు రూ. 11440 కోట్లతో కేంద్ర ఊతం. 59. లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు. 60.కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య.

# పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలు

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, నాదెండ్ల మనోహర్ మరియు సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు.

1. రెవెన్యూ శాఖ: ఏలూరు జిల్లా నుజివీడు టౌన్ & మండలంలో R.S.No.1065/1బి లో 0.60 ఎకరాలు మరియు R.S.No. 1065/2బి లో 9.36 ఎకరాలు కలుపుకుని మొత్తం 9.96 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ స్థాపన కోసం హార్టికల్చర్ & సెరికల్చర్ విభాగ డైరెక్టర్‌కు 33 సంవత్సరాల కాలానికి లీజు ప్రాతిపదికన బదిలీ చేసేందుకు రెవెన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. లీజు అద్దె రూ. 13,7,00,000 పై 10% ప్రాత్రిపదికన 13,70,000 సంవత్సరానికి చెల్లించాలి. అయితే, ప్రతీ 5 సంవత్సరాల వ్యవధిలో ప్రస్తుత లీజు అద్దెపై 10% వరకు పెంచవచ్చు. లేదా BSO-24 నిబంధనల ప్రకారం ఉచితంగా, G.O.Ms.No.571, రెవెన్యూ (అసైన్‌మెంట్-1) శాఖ, తే.14.9.2012 మరియు ఇతర సాధారణ నిబంధనల ప్రకారం కేటాయించవచ్చు.

2. రెవెన్యూ శాఖ: Dr.B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన గ్రామం & మండలంలో సర్వే నెం.972 (పాత R.S.No.971)లో 9.88 ఎకరాల లీజును మూడు (3) సంవత్సరాల కాలానికి పునరుద్ధరించేందుకు రెవెన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ భూమిని వేదాంత లిమిటెడ్ (I&I ద్వారా)కు ఆన్‌షోర్ డ్రిల్లింగ్ కార్యకలాపాల కోసం కేటాయించనున్నారు. లీజు అద్దె మార్కెట్ విలువపై 10% చొప్పున ఏడాదికి రూ. 15,00,000/- (మొత్తం భూమి విలువ 9.88 ఎకరాలకు రూ.14,82,000) చెల్లించాలి. ఇది G.O.Ms.No..571, రెవెన్యూ (అసైన్‌మెంట్-I) శాఖ, తే.14.09.2012 లోని 3(h)(d) నిబంధనల ప్రకారం ఉంటుంది.

3. రెవెన్యూ శాఖ: తిరుపతి జిల్లా దామినేడు గ్రామం సర్వే నెం.193-8, 193-9 మొదలైన వాటిలో మొత్తం 28.37 ఎకరాల ప్రభుత్వ భూమిను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, తిరుపతి స్థానంలో SAAP కు "స్పోర్ట్స్ సిటీ" స్థాపన కోసం ఉచితంగా ఆ భూమిని బదిలీ చేసేందుకు తే.12.12.2025న రెవెన్యూ (భూములు-VIII) శాఖ ద్వారా జారీ చేసిన G.O.Ms.No.490 ఆదేశాలను ధృవీకరించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ముందుగా తే.28.11.2025న జరిగిన మంత్రి మండలి సమావేశంలో కౌన్సిల్ రిజల్యూషన్ నెం.571/2025 ద్వారా ఈ భూమిని AP టూరిజం అథారిటీకు నేషనల్ స్టాండర్డ్ స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్థాపనకు కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. తరువాత యువజన, పర్యాటక &



సాంస్కృతిక శాఖ అభ్యర్థన మేరకు APTA స్థానంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (SAAP)కు "స్పోర్ట్స్ సిటీ" స్థాపన కోసం బదిలీ చేయాలని నిర్ణయించారు. తత్కాలిక అవసరం దృష్ట్యా తే.12.12.2025న ఆదేశాలు జారీ చేయడం జరిగింది. BSO-24 మరియు G.O.Ms.No.571, రెవెన్యూ (అసైన్‌మెంట్-I) శాఖ, తే.14.9.2012 నిబంధనలు మరియు సాధారణ షరతులకు లోబడి ఉచితంగా బదిలీ చేయబడుతుంది.

4. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ:
తే.11.12.2025న విడుదల చేసిన G.O.Ms.No. 269, MA&UD (CRDA) శాఖ ఆదేశాలను ధృవీకరించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో అమరావతిలో వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు కోసం నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (NABARD) నుండి NABARD ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ (NIDA) స్కీమ్ కింద రూ.7,387.70 కోట్ల రుణం పొందేందుకు APCRDA కమిషనర్, విజయవాడకు అనుమతి ఇవ్వడానికి ఈ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. NABARD ద్వారా మంజూరు చేసిన రుణం నిబంధనలు మరియు షరతుల ప్రకారం 5% గ్యారెంటీ ఫీజు చెల్లింపుకు లోబడి అమలు చేయాలి. APCRDA కమిషనర్ లేదా కమిషనర్ చేత అధికారం పొందిన ఏ APCRDA అధికారికైనా ఆర్థిక శాఖ నుండి రాష్ట్ర ప్రభుత్వ హామీ మరియు కంఫర్ట్ లెటర్ పొందేందుకు, రూ.7,387.70 కోట్ల NABARD రుణానికి భద్రత కల్పించేందుకు, రుణ ఒప్పందం మరియు అథారిటీ నిర్ణయాల అమలుకు అవసరమైన ఇతర చర్యలు మరియు డాక్యుమెంట్లను అమలు చేసేందుకు అధికారం ఇవ్వడానికి ఈ ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

5. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ:
వరల్డ్ బ్యాంక్ మరియు ADB ఫైనాన్స్‌తో అమరావతి క్యాపిటల్ సిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద ప్యాకేజీ XXXXX కింద "సర్వే, ఇన్వెస్టిగేషన్, డిజైన్, కన్‌స్ట్రక్షన్, టెస్టింగ్, ఉండవల్లి వద్ద ఫ్లడ్ పంపింగ్ స్టేషన్-2 కమిషనింగ్ (కెపాసిటీ 8400 క్యూసెక్) 15 సంవత్సరాల ఆపరేషన్ & మెయింటెనెన్స్‌తో లంప్‌సమ్ కాంట్రాక్ట్ (టెండర్) ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమరావతి క్యాపిటల్ సిటీలో" పనికి L1 బిడ్‌ను ఆమోదించేందుకు చైర్‌పర్సన్ & M.D, ADCL, విజయవాడకు అధికారం ఇవ్వడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కాంట్రాక్ట్ విలువ రూ.443,76,31,461.63 (ECV విలువపై ం4.75% అదనంగా). ఈ పనిని L1 బిడ్డర్‌కు అప్పగించడానికి మరియు అవార్డు ఇవ్వడానికి, వరల్డ్ బ్యాంక్ మరియు ADB ఫైనాన్సింగ్ ద్వారా APCRDA నిధులు అందజేయడానికి, C&MD, ADCL అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు అనుమతి ఇవ్వడం జరిగింది. APCRDA అథారిటీ తన రిజల్యూషన్ నెం.617/2025, తే.22.12.2025 ద్వారా దీనికి ఆమోదం తెలిపింది.

6. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ:
అమరావతి క్యాపిటల్ సిటీలో ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌ల లేఔట్‌లలో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో అనుబంధంగా జోన్-8 ఏరియాలోని కృష్ణయపాలెం (P), వెంకటపాలెం (P), పెనుమాక (P) మరియు ఉండవల్లి (P) గ్రామాల్లో మరియు ప్రక్కనే ఉన్న జోన్‌లలోని పెనుమాక లేఔట్‌లో ప్యాకేజీ XXXXXI కింద "రోడ్లు, డ్రైన్స్, వాటర్ సప్లై, సీవరేజ్, పవర్ & ICT కోసం యుటిలిటీ డక్ట్స్, రీయూజ్ వాటర్‌లైన్, STP & అవెన్యూ ప్లాంటేషన్" నిర్మాణానికి L1 బిడ్‌ను ఆమోదించేందుకు చైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడకు అధికారం ఇవ్వడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. లంప్‌సమ్ కాంట్రాక్ట్ (టెండర్) ప్రాతిపదికన 2 సంవత్సరాల DLP తో కాంట్రాక్ట్ విలువ రూ.1358,00,19,392.34 (ECV విలువపై ం4.03% అదనంగా). ఈ పనిని L1 బిడ్డర్‌కు అప్పగించడానికి మరియు అవార్డు ఇవ్వడానికి, APCRDA నిధులు అందజేయడానికి, C&MD, ADCL అవసరమైన అన్ని చర్యలు తీసుకునే విధంగా అనుమతి ఇవ్వడం జరిగింది. APCRDA అథారిటీ తన రిజల్యూషన్ నెం. 618/2025, తే.22.12.2025 ద్వారా దీనికి ఆమోదం తెలిపింది.

7. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ:
తిరుపతి జిల్లా సెట్టిపల్లి లాండ్ పూలింగ్ స్కీమ్ కింద తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (TUDA)చే అమలు చేయబడిన అన్ని కన్వేయెన్స్ డీడ్స్‌కు సంబంధించి లబ్ధిదారులకు/కేటాయింపుదారులకు ఇండియన్ స్టాంప్ యాక్ట్, 1899లోని సెక్షన్ 9(a) కింద స్టాంప్ డ్యూటీ మరియు A.P. రిజిస్ట్రేషన్ యాక్ట్, 1908లోని సెక్షన్ 78 కింద రిజిస్ట్రేషన్ ఫీజు నుండి మినహాయింపు కల్పించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తిరుపతిలోని సెట్టిపల్లి గ్రామంలో దశాబ్దాలుగా టైటిల్ లేకుండా ప్రైవేట్ ఆక్రమణలో ఉన్న పెద్ద భూములను క్రమబద్ధీకరించేందుకు ఈ లాండ్ పూలింగ్ స్కీమ్ ప్రవేశపెట్టబడింది. G.O.Ms.No..60 తే.24.01.2019 మరియు G.O.Ms.No.173 తే.15.02.2019 ద్వారా ఆమోదించిన ఈ పథకం కింద 2,206 హౌస్ సైట్ ప్లాట్ల యజమానులకు (123.09 ఎకరాలలో 50% భాగస్వామ్యం) మరియు 251 వ్యవసాయ భూ యజమానులకు (163.74 ఎకరాలలో 30% భాగస్వామ్యం) అభివృద్ధి చేసిన ప్లాట్లు ఉచితంగా రిజిస్టర్ చేయాలని నిర్ణయించారు. మొత్తం 2,457 మంది లబ్ధిదారులకు ఈ మినహాయింపు వర్తిస్తుంది. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు యొక్క ఆర్థిక భారం దాదాపు రూ.16.25 కోట్లుగా అంచనా వేయబడింది.

8. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ:
CRDA ప్రాంతంలో వివిధ సంస్థలకు భూమి కేటాయింపుకు సంబంధించిన సమీక్షకు తే.22.12.2025న జరిగిన GoM సమావేశం సిఫార్సులను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అమరావతి లాండ్ అలాట్‌మెంట్ రూల్స్, 2017 మరియు అమరావతి లాండ్ అలాట్‌మెంట్ రెగ్యులేషన్స్ 2017 నిబంధనలకు అనుగుణంగా APCRDA కమిషనర్ కు అవసరమైన చర్యలు తీసుకునేందుకు అనుమతి ఇవ్వడం జరిగింది.

9. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ:
మంగళగిరి తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్-AS లో వికేంద్రీకృత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరియు మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణానికి రూ.1673.51 కోట్లకు ప్రతిపాదన చేసేందుకు పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఈ ప్రాజెక్టును హైబ్రిడ్ అన్యూటీ మోడల్ (HAM) కింద రెండు దశల్లో అమలు చేయనున్నారు. మొత్తం ఖర్చు రూ.1673.51 కోట్లు (CAPEX రూ.1111.03 కోట్లు + అన్యూటీల వడ్డీ రూ.428.81 కోట్లు + GST రూ.77.20 కోట్లు + OPEX రూ.56.47 కోట్లు). ఫేజ్-I లో 7 జోన్లలో 300 కి.మీ UGD నెట్‌వర్క్, 4 లిఫ్ట్ స్టేషన్లు, 26.48 MLD STP లతో రూ.604.32 కోట్ల ఖర్చు అవుతుంది. ఫేజ్-II లో 13 జోన్లలో 231 కి.మీ UGD నెట్‌వర్క్, 14 లిఫ్ట్ స్టేషన్లు, 21.03 MLD STP లతో రూ.563.18 కోట్ల ఖర్చు అవుతుంది. HAM మోడల్ కింద ప్రభుత్వం/ULB/APCRDA 40% (నిర్మాణ సమయంలో) మరియు ప్రైవేట్ డెవలపర్ 60% (సెమీ-యాన్యువల్ అన్యూటీ పేమెంట్ల ద్వారా 10 సంవత్సరాల్లో తిరిగి చెల్లించబడుతుంది) భాగస్వామ్యంతో అమలు చేయబడుతుంది.

10. పర్యావరణం, అటవీ, శాస్త్ర & సాంకేతిక శాఖ:
తే.10.02.2025న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు W.P.Nos. 24591 & 17319 of 2012 మరియు 16265 of 2014లో జారీ చేసిన ఆదేశాలను అమలు చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

పిటిషనర్ సురేష్ కుమార్‌ను అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ACF)గా నియమించడం, ACF క్యాడర్‌లో సూపర్‌న్యూమెరరీ పోస్ట్‌ను సృష్టించడం, రూ.61960-151370 వేతన స్కేల్‌లో నోటిఫికేషన్ నెం.23/2007 తే. 06.12.2007లోని బ్యాచ్ మేట్స్‌తో సమానంగా సీనియారిటీతో నియమించడం, ఇతర అనుబంధ ప్రయోజనాలను నోషనల్‌గా పరిగణించడం,

(మిగతా 2వ పేజీలో)

# సాంకేతికత ద్వారా తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన పరిష్కారాలు

**- నీటి సమస్యలకు వినూత్న పరిష్కారాలే జల శక్తి హాక్ థాన్ లక్ష్యం - ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు రూ. 1 లక్ష నుంచి రూ.1 కోటి వరకు ఆర్థిక సాయం - ప్రతి నీటి బిందువును సంరక్షిద్దాం - నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు**

**విజయవాడ, (రాజధాని వార్తలు):** జల సమస్యలకు పరిష్కారాలు కనుగొని నూతన సాంకేతికతతో నీటి నిర్వహణను మెరుగుపర్చడమే జల శక్తి హాక్ థాన్ – 2025 ముఖ్య ఉద్దేశ్యమని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు తెలిపారు. జలశక్తి మంత్రిత్వ శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్మెంట్ మరియు రెజువనేషన్ ఆధ్వర్యంలో జల్ శక్తి హ్యాక్ థాన్ – 2025 పై ప్రాంతీయ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు హాజరై మాట్లాడుతూ.. మీరు నివసిస్తున్న ప్రాంతం లేదా మీ గ్రామంలో నీటి సమస్యలు ఏమైనా ఉంటే గుర్తించి సాధ్యమైన పరిష్కారాన్ని 10 లైన్లలో జల శక్తి మంత్రిత్వ శాఖ పోర్టల్ bharatwin.mowr.gov.in లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. నీరు అనేది కేవలం శాస్త్రవేత్తలకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, సామాన్య రైతు నుండి మేధావుల వరకు ప్రతి ఒక్కరికీ సంబంధించిన అంశంగా పేర్కొన్నారు. కోవిడ్ అనంతరం నీటి నాణ్యతలో వచ్చిన మార్పులు, మందుల వ్యర్థాలు మైక్రో ప్లాస్టిక్స్ వల్ల కలుగుతున్న కాలుష్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమాజ అవసరాలతో నేరుగా సంబంధం ఉన్న సివిల్ ఇంజనీర్లు సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడంలో ముందుండాలన్నారు. తప్పు అయినా పర్వాలేదని విద్యార్థులు ఆలోచనలను పంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. సిగ్గు పడటం వల్ల అవకాశాలను కోల్పోతామని ఆయన తన సొంత అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు జల శక్తి మంత్రిత్వ శాఖ రూ. 1 లక్ష నుండి రూ. 1 కోటి వరకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. వచ్చే ఐదేళ్ల పాటు నిరంతరంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు తెలియజేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సీఈవో ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో వనరులు, బడ్జెట్ పరిమితంగా ఉన్నప్పటికీ, సాంకేతికతతో ఆ లోటును భర్తీ చేయవచ్చన్నారు. తక్కువ ఖర్చుతో, పరిమిత మానవ వనరులతో కూడా ఖచ్చితమైన పరిష్కారాలను టెక్నాలజీ ద్వారా సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థి దశలో చేసే ప్రాజెక్టులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, సమాజంలోని వాస్తవ సమస్యలకు పరిష్కారాలుగా మారాలని ఆయన సూచించారు. అందుబాటులో ఉన్న భూగర్భ జలాలు, వర్షపాతం, రిజర్వాయర్ డేటాను ఉపయోగించి శాస్త్రీయ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నగరాల్లో సంభవించే వరదలు, అటవీ సంరక్షణ, విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో రద్దీ నిర్వహణ, అలాగే శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో మానవ జంతు సంఘర్షణ వంటి సమస్యలకు డ్రోన్లు, కెమెరాల వంటి ఆధునిక సాంకేతికతతో పరిష్కరించుకుని అభివృద్ధితో ముందుకెళ్లవచ్చన్నారు. ఆర్టీజీఎస్ వెబ్‌సైట్ లో ప్రస్తుతం దాదాపు 38 హ్యాక్ థాన్లు అందుబాటులో ఉన్నాయని, వరదలు, అటవీ సంరక్షణ, డేటా ఆధారిత నిర్ణయాల కోసం కొత్త ఆలోచనలు దేశానికి అవసరమన్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధ నీటి సమస్యలకు యువత వినూత్నమైన పరిష్కారాలు చూపాలని ప్రఖర్ జైన్ ఆశాభావం వ్యక్తం చేశారు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజనల్ డైరెక్టర్ ఎన్. జ్యోతి కుమార్ మాట్లాడుతూ మన దేశాన్ని ఆకలి నుండి హరిత విప్లవం వైపు తీసుకెళ్లిన సివిల్ ఇంజనీర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఒకప్పుడు మనం నీటి వనరులను అభివృద్ధి చేసే పనిలో ఉండేవారమని, కానీ నేడు నీటిని మేనేజ్ చేయడం చాలా ముఖ్యం అన్నారు. ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. నేషనల్ ఎక్స్ పర్ట్ ఆన్ వాటర్, శానిటేషన్ & హైజీన్ (మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి) ఎ.వరప్రసాదరావు మాట్లాడుతూ జాతి వికాసానికి నీరు ఎంత ముఖ్యమో మనిషి వికాసానికి విజ్ఞానం అంత అవసరమన్నారు.

స్థానిక జలవనరులపై అవగాహనతో డేటా ఆధారిత ప్రణాళికలు రూపొందించాలని విద్యార్థులకు సూచించారు. సైంటిస్ట్ డా.ఎస్వీ విజయ్ కుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ వికసిత్ భారత్–2047 లక్ష్యంగా దేశం ఎదుర్కొంటున్న వరదలు, కరువు, భూగర్భ జలాల తగ్గుదల, నీటి నాణ్యత వంటి సమస్యలకు యువత నుంచి వినూత్న సాంకేతిక పరిష్కారాలను కనుగొనడమే హ్యాక్ థాన్ – 2025 ప్రధాన ఉద్దేశ్యమన్నారు.. వరదల నిర్వహణ, కరువు నివారణ, భూగర్భ జలాల పెంపు, నీటి నాణ్యత మెరుగుదల అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను bharatwin.mowr.gov.in అనే వెబ్ సైట్ ద్వారా సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ అకడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ పి.వెంకటేశ్వరరావు, భూగర్భవనరుల శాఖ అధికారులు, కళాశాల విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, అంతర్జాతీయ సంస్థల మధ్య చారిత్రాత్మక ఒప్పందం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యు) విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను కల్పించే దిశగా ఒక కీలక అడుగు పడింది. యునైటెడ్ నేషన్స్ అసోసియేషన్ మిషన్ గ్రూప్ ఫర్ ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ (ఏపియుఎన్ఏ) మరియు అంతర్ ప్రభుత్వ సంస్థల (ఐజిఓ) ద్వారా అనుబంధంగా ఉన్న UNA Group Entities సంస్థలతో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది.

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా ప్రగతి: వి.సి. ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో విశ్వవిద్యాలయ ఉప కులపతి (విసి) ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య, పరిశోధన, మరియు శిక్షణ లభిస్తాయని తెలిపారు.

ముఖ్య అంశాలు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డిజిఎస్), సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, మానవ హక్కులు మరియు అంతర్జాతీయ సంబంధాలపై సంయుక్త వర్క్‌షాప్‌లు, సెమినార్లు, ఇంటర్న్‌షిప్‌లు నిర్వహించనున్నారు.

నాయకత్వ లక్షణాలు: విద్యార్థుల్లో గ్లోబల్ అవగాహన, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

అంతర్జాతీయ వేదికలపై విద్యార్థుల ప్రతిభ: జయ రాములు లింగుట్ల మాస్కో (రష్యా) లోని ఐసిఎస్‌టిఐ చీఫ్ ఎక్స్‌పర్ట్ & యునైటెడ్ నేషన్స్ విజన్ డిప్లొమాట్ శ్రీ జయ రాములు లింగుట్ల మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం విద్యా రంగంలో ఒక మైలురాయి అని అభివర్ణించారు.

ఐసిఎస్‌టిఐ సహకారంతో అంతర్జాతీయ సెమినార్‌లు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, భారతీయ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

**పరిశోధనలకు కొత్త బలం: రిజిస్ట్రార్ డా. కె. సునీత**

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.కె.సునీత మాట్లాడుతూ, ఈ ఒప్పందం విశ్వవిద్యాలయ అకడమిక్ ప్రతిష్టను పెంచుతుందని తెలిపారు. విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో విస్తృత అవకాశాలు లభిస్తాయని, అధ్యాపకులు అంతర్జాతీయ సంస్థలతో కలిసి సంయుక్త పరిశోధనలు చేయవచ్చని ఆమె పేర్కొన్నారు.

సమగ్ర అభివృద్ధికి బాటలు: ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను, గ్లోబల్ దృక్పథాన్ని పెంపొందించడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని, ఇది వారి అకడమిక్ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ ఒప్పందం ద్వారా నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యా సంస్థల సరసన చేరి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తోంది ఈ కార్యక్రమంలో వి ఎస్ యు కావలి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. శ్రీనివాసరావు, ఆచార్య జి.విజయానంద కుమార్ బాబు, ఆచార్య టి.వీరారెడ్డి, డాక్టర్ సి హెచ్. వెంకటరాయలు, డాక్టర్ ఎం హనుమారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తులో ACF లో ఒక శాశ్వత పదవిని రద్దు చేయడం వంటివి ఈ ఆదేశాల్లో ఉన్నాయి. APPSC నోటిఫికేషన్ నెం.23/2007 తే.06.12.2007 ద్వారా 22 ACF ఖాళీలకు నేరుగా నియామకం కోసం ప్రకటన జారీ చేయబడింది. మెరిట్ జాబితాలో సురేష్ కుమార్ 9వ ర్యాంక్ సాధించారు. అయితే APPSC వర్టికల్ రిజర్వేషన్‌తో పాటు స్వతంత్రంగా హారిజాంటల్ రిజర్వేషన్ వర్తింపజేయడం వల్ల నలుగురు మహిళా అభ్యర్థులను చేర్చడంతో ఆయన ఎంపిక కాలేదు. హైకోర్టు హారిజాంటల్ రిజర్వేషన్ వర్టికల్ రిజర్వేషన్ చట్రంలోనే వర్తింపజేయాలని స్పష్టం చేసింది. న్యాయ శాఖ అభిప్రాయం ప్రకారం ఈ తీర్పుపై అప్పీల్ చేయడంలో విజయం సాధించే అవకాశం లేదు.

11. సాంఘిక సంక్షేమ శాఖ:

షెడ్యూల్డ్ కులాల 11,479 మంది లబ్ధిదారుల ప్రయోజనం కోసం NSKFDC మరియు NSKFDC కు సంబంధించి రూ.41.61 కోట్ల బకాయి వడ్డీ మొత్తాన్ని 4 నెలల వ్యవధిలో ప్రిన్సిపల్ (అసలు) మొత్తం చెల్లింపుకు లోబడి మినహాయించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. APPSC లిమిటెడ్ NSKFDC మరియు NSKFDC సహకారంతో పేద షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు ఆదాయ కల్పన కోసం రుణాలు అందిస్తోంది. తే.30.11.2025 నాటికి NSKFDC కింద 8,021 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.271.20 కోట్ల రుణం మంజూరు చేయబడింది, ఇందులో రూ.79.47 కోట్లు చెల్లించబడ్డాయి, రూ.190.70 కోట్లు బకాయి ఉంది మరియు రూ.32.56 కోట్ల వడ్డీ ఉంది. NSKFDC కింద 3,458 మంది లబ్ధిదారులకు రూ.68.39 కోట్ల రుణం మంజూరు చేయబడింది, ఇందులో రూ.6.23 కోట్లు చెల్లించబడ్డాయి, రూ.62.14 కోట్లు బకాయి ఉంది మరియు రూ.10.67 కోట్ల వడ్డీ ఉంది. లబ్ధిదారులు రుణ భారం నుండి ఉపశమనం పొందేందుకు మరియు NSKFDC, NSKFDC లు తదుపరి రుణాలు అందించేందుకు వీలుగా ఈ వడ్డీ మినహాయింపు అవసరం. ఈ నిర్ణయం వలన 11,479 మంది లబ్ధిదారులు బకాయిల నుండి ఉపశమనం పొందడంతో పాటు కొత్త రుణాలు పొందే సౌకర్యం ఏర్పడుతుంది.

12. ఇంధన శాఖ:

2025–26 సంవత్సరానికి విద్యుత్ రంగంలో పనితీరుకు అనుసంధానించిన GSDP లో 0.50% వరకు అదనపు రుణాన్ని పొందేందుకు ప్రిపెయిడ్ స్మార్ట్ మీటరింగ్‌ను అన్ని ప్రభుత్వ శాఖల సేవలకు అమలు చేయడానికి సవరించిన పద్ధతులపై AP పవర్ కో–ఆర్డినేషన్ కమిటీ (APPSC) సభ్యుల కన్వీనర్ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

13. నీటి వనరుల శాఖ:

కలంగి నది ఎడమ ఒడ్డున ఉన్న ఫ్లడ్ బ్యాంక్ అభివృద్ధి పనుల్లో Package-I కింద ఉన్న పనులను ముందుగానే ముగించడానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. M/s GVR Infra Projects Limited సంస్థకు అప్పగించ బడిన ఈ పనులు D.V. సత్రం మరియు తడ మండలాల పరిధిలో KM 0.000 నుండి KM 26.150 వరకు కలంగి నది సమీప ప్రాంతాల్లో ఫ్లడ్ బ్యాంక్ నిర్మాణం, పాత స్లూయిసులు మరియు నిర్మాణాల పునర్నిర్మాణం, కొత్త నిర్మాణాల ఏర్పాటు, WBM రోడ్ల రూపకల్పన మరియు నిర్మాణం వంటి అంశాలు ఉన్నాయి.

14. నీటి వనరుల శాఖ:

AVR HNSS ప్రాజెక్ట్–ఫేజ్–I–స్టేజ్–I లోని PS No.9 నుండి PS No.11 వరకు పంపింగ్ స్టేషన్లకు ఆమోదించబడిన డిజైన్స్/డ్రాయింగ్‌ల ప్రకారం ఇండక్షన్ మోటార్లలో పెరిగిన మెగావాట్ కెపాసిటీ కోసం అదనపు ఖర్చుకు రూ.76,80,000/– మొత్తానికి పరిపాలనా ఆమోదం ఇవ్వడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అమలు సమయంలో ఏర్పడిన వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకోబడింది.

15. ఆర్థిక శాఖ:

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 2024 జనవరి 1వ తేదీ నుండి డీఏ/డీఆర్ 3.64% పెంపు చేస్తూ అమలులోకి వచ్చే విధంగా ఆర్థికశాఖ 2025 అక్టోబర్ 20 & 21 తేదీల్లో జారీ చేసిన G.O.Ms.No.60, 61, 62 & 63 ఆదేశాలను ఆమోదించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ, వ్యయ విభాగం 7వ కేంద్ర జీతాల కమిషన్ (2016) ప్రకారం వేతనాలు పొందుతున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు DA ను 46% నుండి 50%కు w.e.f. 01.01.2024 నుండి పెంచేందుకు O.M.No.1/1/2024–E.II(B) తే.12.03.2024 ద్వారా ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా 6వ కేంద్ర జీతాల కమిషన్ (2006) ప్రకారం వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు DA ను 230% నుండి 239%కు w.e.f.01.01.2024 నుండి పెంచేందుకు O.M.No.1/3(1)/2008–E.II(B) తే.03.06.2024 ద్వారా ఆదేశాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులు మరియు పెన్షనర్లకు DA/DR ఏ 3.64% పెంపు (33.67% నుండి 37.31%కు) తే.01.01.2024 నుండి అమలు చేస్తూ అక్టోబర్ 2025 జీతం నుండి ప్రయోజనం అందించేందుకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

16. గ్రామ, వార్డు సచివాలయాలు:

GSWS శాఖ, డైరెక్టరేట్, గ్రామ / వార్డు సచివాలయాలు మరియు జిల్లా GSWS కార్యాలయాల నామకరణాలను మార్చేందుకు "ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయాలు మరియు వార్డు సచివాలయాలు చట్టం, 2023"లో సవరణ చేయడానికి ఆర్డినెన్స్ జారీ చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. స్వర్ణ ఆంధ్ర లక్ష్యాలను సాధించడంలో గ్రామ/వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషిస్తాయి, అంటే, మానవ వనరులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మరియు పారిశ్రామిక అభివృద్ధి పౌరుల వ్యక్తిగత, కుటుంబ మరియు సమాజ అవసరాలను తీర్చడానికి అభివృద్ధి స్వర్ణ ఆంధ్ర విజన్ డాక్యుమెంట్ ప్రకారం కార్యనిర్వాహకుల పాత్రలు & బాధ్యతలను సవరించాల్సిన అవసరం ఉంది. GSWS విభాగం యొక్క ప్రస్తుత పేరు ఇకపై శాఖ యొక్క ప్రస్తుత కార్యకలాపాలు, బాధ్యతలు లేదా అందించాల్సిన సేవల పూర్తి శ్రేణిని ఖచ్చితంగా వివరించదు. వ్యూహాత్మక కార్యాచరణ కారణాల దృష్ట్యా నామకరణాన్ని మార్చడం అవసరం మరియు శాఖ & దాని ప్రస్తుత విధులు, పరిధి మరియు వ్యూహాత్మకం మెరుగ్గా ప్రతిబింబించేదుకు ఈ మార్పు తప్పనిసరి.

17. న్యాయ – హోం (కోర్టులు) శాఖ:

ఈ–కోర్ట్స్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని 13 జిల్లా కోర్టుల్లో 13 సిస్టమ్ ఆఫీసర్ పోస్టులు (40,970–1,24,380 వేతన శ్రేణి) మరియు 26 సిస్టమ్ అసిస్టెంట్ పోస్టులు (25,220–80,910 వేతన శ్రేణి) కల్పనకు రాష్ట్ర మంచి మండలి ఆమోదం తెలిపింది. ప్రస్తుతం కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న సిబ్బందిని ఈ కొత్త పోస్టుల్లో విలీనం చేయడం, అలాగే మిగిలిన ఖాళీలను కాంట్రాక్టు విధానంలోనే భర్తీ చేయడానికి ప్రతిపాదించబడింది.

18. యువజన వ్యవహారాలు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ:

APTDC VC&MD ప్రతిపాదన మేరకు, తిరుపతి జిల్లా పెరూరు గ్రామం Sy.No.604లోని ప్రభుత్వ భూమిలో "Hyatt Regency" పేరుతో ఐదు నక్షత్రాల లగ్జరీ హోటల్ స్థాపనకై M/s MRKR Constructions & Industries Pvt. Ltd.తో 2024 ఫిబ్రవరి 14న కుదిరిన లీజ్ ఒప్పందాన్ని రద్దు చేసి, పెట్టుబడిదారు చెల్లించిన చట్టబద్ధ రుసుములను తిరిగి చెల్లించడానికి పర్యాటక శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ముందుగా G.O.Ms.No.14 తే.21.7.2023 ద్వారా పెరూరు విలేజ్ సర్వే నెం.604లో 3 ఎకరాలు, తరువాత G.O.Ms. No.23 తే.08.11.2023 ద్వారా అదనంగా 2 ఎకరాలు (మొత్తం 5 ఎకరాలు) రూ.218 కోట్ల పెట్టుబడితో కేటాయించబడింది. పెట్టుబడిదారు రూ.6.03 కోట్లు (అడ్వాన్స్ లీజు అద్దె, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ ఫీజు, పెర్ఫార్మెన్స్ సెక్యూరిటీ మొదలైనవి) చెల్లించి ఫైర్ మరియు ఎయిర్‌పోర్ట్ NOC లు పొంది, TUDA కు డిజైన్స్ సబ్మిట్ చేశారు. అయితే అదే సర్వే నెం.604లో ఓబెరాయ్ గ్రూప్ ప్రాజెక్ట్‌పై విస్తృత ప్రజా వ్యతిరేకత మరియు ధార్మిక సంస్థల నిరసనల కారణంగా తిరుమల పవిత్రత పరిరక్షణ కోసం TTD బోర్డు రిజల్యూషన్ నెం.102 తే.18.11.2024 ద్వారా భూకేటాయింపు రద్దు చేయాలని సిర్సు చేసింది. తదనుగుణంగా G.O.Ms.No.22 తే.07.08.2025 ద్వారా ప్రభుత్వం ఓబెరాయ్ గ్రూప్ కేటాయింపు రద్దు చేసింది. అదే సర్వే నెంబర్‌లో ఉన్న MRKR కన్‌స్ట్రక్షన్స్ లీజ్ కూడా లీజ్ డీడ్ క్లాజ్ 12.2 (పబ్లిక్ పర్పస్ నాన్–ఫాల్ట్ టెర్మినేషన్) కింద 60 రోజుల నోటీసుతో రద్దు చేయబడింది.

19. మౌలిక వసతులు మరియు పెట్టుబడుల శాఖ:

తిరుపతి జిల్లా దుగరాజుపట్నంలో Shipbuilding Development Scheme కింద గ్రీన్‌ఫీల్డ్ పోర్టు మరియు షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్థాపనకు అవసరమైన చర్యలు ఆంధ్రప్రదేశ్ సముద్ర మండలి తీసుకునేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

20.మౌలిక వసతులు మరియు పెట్టుబడుల శాఖ:

SPSR నెల్లూరు జిల్లా దామవరం గ్రామం Sy.No.1/1లో ఉన్న 418.14 ఎకరాల భూమిని దగదర్తి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి కోసం సేకరించేందుకు ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు అనుమతి ఇవ్వడం, అలాగే జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన ప్రకారం శాశ్వత లీజ్ హోల్డర్లకు ఎకరాకు 13 లక్షల చొప్పున పరిహారం చెల్లించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

21. రవాణా, రోడ్లు & భవనాల శాఖ:

లైఫ్ టాక్స్ వర్తించే మోటార్ వాహనాలపై లైఫ్ టాక్స్‌లో 10% చొప్పున "రోడ్ సేఫ్టీ సెస్" ప్రవేశపెట్టడానికి ఆర్డినెన్స్ జారీ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. AP మోటార్ వెహికల్స్ టాక్సేషన్ యాక్ట్, 1963లో సెక్షన్ 3–C ను కొత్తగా చేర్చడం మరియు AP MVT యాక్ట్ 1963లో తొమ్మిదవ షెడ్యూల్ తర్వాత పదవ షెడ్యూల్‌ను జోడించడం ద్వారా సవరణ చేయబడుతుంది. ఈ విధంగా సేకరించబడే మొత్తాన్ని AP రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు బదిలీ చేసి రోడ్ల మెరుగుదల, కీలకమైన రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం మరియు రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలను తగ్గించడం కోసం ప్రత్యేకంగా ఉపయోగించబడుతుంది. రాష్ట్రంలో ప్రతినెలా సుమారు 73,000 కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. ఈ రోడ్ సేఫ్టీ సెస్ ద్వారా నెలకు రూ.22.5 కోట్లు, సంవత్సరానికి రూ.270 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాలపై GST ను 28% నుండి 18%కు తగ్గించడంతో వాహన కొనుగోలుదారులకు గణనీయమైన ఆదా కలుగుతోంది. అందువల్ల ఈ చిన్న సెస్ విధించడం వల్ల వాహన యజమానులపై అధిక ఆర్థిక భారం ఉండదు. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో లేనందున బిల్లు స్థానంలో ఆర్డినెన్స్ జారీ చేయడానికి ఆమోదం తెలిపింది.

22. రెవిన్యూ శాఖ:

బాపట్ల మండలంలోని వెస్ట్ బాపట్ల గ్రామం Sy.No.1341-3Aలో ఉన్న 2 ఎకరాల ప్రభుత్వ భూమిని టిడిపి జిల్లా అధ్యక్షుడు, బాపట్లకు లీజ్ పద్ధతిలో కేటాయించి, టిడిపి జిల్లా కార్యాలయ భవనం నిర్మాణానికి అనుమతి ఇవ్వడానికి రెవిన్యూ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్రమంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ భూమికి గాను ఎకరాకు సంవత్సరానికి 1,000 చొప్పున లీజ్ రుసుము చెల్లిస్తూ, 33 సంవత్సరాలపాటు లీజ్‌పై భూమిని వినియోగించుకునేలా ప్రతిపాదించబడింది.

23. రెవెన్యూ శాఖ:

విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం, గుడివాడ గ్రామంలోని Sy.No.27/3లో ఉన్న 18.57 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్రీయ సేవా సమితికి బదిలీ చేయడానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ చేసిన ప్రతిపాదన రాష్ట్ర మంత్రి ఆమోదం తెలిపింది. ఈ భూమికి గాను ఎకరాకు 80 లక్షల చొప్పున, మొత్తం 14,85,60,000 పరిహారం చెల్లించాలనే జిల్లా కలెక్టర్, విశాఖపట్నం ప్రతిపాదన మేరకు భూస్వామ్య హక్కుల బదిలీకి అనుమతి ఇచ్చేందుకు ప్రతిపాదించడమైంది.

24. పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ:

అమరావతి రాజధానిలో "అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్" నిర్మాణానికి రూపకల్పన మరియు నిర్మాణ విధానంలో టెండర్ మంజూరు చేయడానికి మరియు ఈ ప్రాజెక్టుకు ?137 కోట్లు పరిపాలనా ఆమోదం ఇవ్వడం, అలాగే టెండర్ ప్రక్రియలో అతి తక్కువ బిడ్ సమర్పించిన L1 బిడ్డర్ అయిన లార్సన్ & టూబ్రో సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించేందుకు అనుమతి ఇవ్వడానికి రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల

# “సోమిరెడ్డికి ఇరిగేషన్ పేరెత్తితే భయం”

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, పొదలకూరు వైకాపా మండల కన్వీనర్ పెదమల్లు రమణా రెడ్డి, రాష్ట్ర వీవర్స్ విభాగం ప్రధాన కార్యదర్శి కోనం చిన్న బ్రహ్మయ్య, జిల్లా సమాచార హక్కు చట్టం విభాగం ప్రధాన కార్యదర్శి కేతురామిరెడ్డి, మండల వైకాపా ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి రమణారెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ అంజద్ భాష, ఎంపీటీసీ సభ్యులు గుంటి శ్రీనివాసులు, యువజన విభాగ జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల ప్రతాప్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆదూరు సుబ్బులు, హేమంత్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగవరపు వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇరిగేషన్‌లో సోమిరెడ్డి పాల్పడిన అవినీతి నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామన్న పొదలకూరు వైకాపా నాయకులు సోమిరెడ్డి చెంచాల ఉడుత బెదిరింపులకు భయపడేవారు ఎవరులేరన్న మండల నాయకులు. సోమిరెడ్డి వేసే ఎంగిలి మెతుకులు మేసే సోమిరెడ్డి చెంచాలు, నిన్న జరిగిన పత్రికా సమావేశంలో సోమిరెడ్డి నీతి గురించి, నిజాయితీ గురించి వీళ్లకు ఏదో తెలిసినట్లు మాట్లాడుతున్నారు. నిన్న మాట్లాడినటువంటి సోమిరెడ్డి చెంచాలకు దమ్ము, ధైర్యం ఉంటే, పొదలకూరు మండలంలో జరిగిన ఇరిగేషన్ పనులపై బహిరంగ చర్చకు సిద్ధమా! సర్వేపల్లిలో సోమిరెడ్డి చేసినటువంటి అవినీతి, అక్రమాలు ప్రకృతి వనరులు గ్రావెల్ దగ్గర నుండి బూడిద, ఇసుకను దేనిని వదలకుండా, సర్వం దోపిడీ చేశాడు. మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన కేసులు, చేసిన





ఆరోపణలపై సిబిఐ విచారణ చేపట్టమని హైకోర్టును ఆశ్రయించిన దమ్మున్న మగాడు కాకాణి. రైతులకు సంబంధించిన యూరియాను బ్లాక్ మార్కెట్‌లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అమ్ముకుంటూ, రైతులను అన్ని విధాలా మోసం చేస్తున్నటువంటి పార్టీ మీ తెలుగుదేశం పార్టీ కాదా! పొదలకూరు మండలానికి గతంలో ఎంత యూరియాని అందించామో!, ఇప్పుడు మీరు ఎంత యూరియాను రైతులకు అందిస్తున్నారో రికార్డులను బయట పెట్టగలరా! బహిరంగ మార్కెట్‌లో యురియా 350 నుండి 400 రూపాయలు అమ్మకాలు చేస్తుంటే, నువ్వు ఏమో 270 రూపాయలు అంటున్నావు దీనిపై గ్రామాల్లో చర్చిద్దామా!, రైతులు యూరియా కోసం నానాతంటాలు పడుతూ, ఫర్టిలైజర్ షాపుల చుట్టూ తిరగలేక, మీ నాయకులకు కమీషన్లు ఇచ్చి, కొంటున్నది వాస్తవమా కాదా! మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడిన మాటలకు సోమిరెడ్డి సమాధానాలు చెప్పాలి తప్ప, ఆయన చెంచాల చేత మాట్లాడినంత మాత్రాన అబద్ధాలు నిజాలు కావు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇరిగేషన్ పనులలో అవకతవకలు పాల్పడి రైతులను నట్టేట ముంచుతున్నాడు. పనులు చేయకుండానే బిల్లులు చేసుకుంటున్నాడని ఆధారాలతో సహా మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి బయట పెట్టాడు. కనుపూరు కాలువ గతంలో పూడికతీత పనులను బినామీ కాంట్రాక్టర్ ద్వారా నామమాత్రపు పనులు చేసి కోట్లు కొల్లగొట్టిన నీచుడు సోమిరెడ్డి. సోమిరెడ్డి ఏదో దైవాంశ సంభూతుడని నీ చెంచాలు మాట్లాడుతున్నారు, నియోజకవర్గానికి గత ఐదు ఏళ్లలో అభివృద్ధిని చేసి చూపించింది కాకాణి గోవర్ధన్ రెడ్డి, అవినీతి అక్షమాలకు కేరాఫ్‌గా సోమిరెడ్డి నిలుస్తాడని మీ నాయకులే మాట్లాడుతున్న మాట వాస్తవం కాదా! నువ్వు నెల జీతగాడివి కాబట్టి, నీకు సోమిరెడ్డి నీతిమంతుడిగా, నిజాయితీపరుడిగా కనబడతాడు, పొదలకూరు బస్టాండ్ సెంటర్‌కి వస్తే, సోమిరెడ్డి గురించి ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుంది. పొదలకూరు మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా సాగునీటి కాలువల పూడికతీత పనులకు ఎంతమంది కూలీలతో పనులు చేయించారు మాస్టర్లు ఎంతమందికి వేశారో బహిరంగ చర్చకు వచ్చే ధైర్యం ఉందా అని సవాలు విసురుతున్నా! అనవసరమైన సోమిరెడ్డి సోది మాటలు వద్దు, మీకు దమ్ము, ధైర్యం ఉంటే, ఇరిగేషన్ పనులపై గ్రామాలకు వెళ్లి, బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమా! మీరు కోరిన గ్రామానికి మా నాయకుడు వస్తాడు! మీరు నిజాయితీపరులైతే సోమిరెడ్డిని తీసుకొని రావాలని సవాళ్లు విసురుతున్నాం. సర్వేపల్లిలో సర్వం దోపిడీ చేస్తున్న సోమిరెడ్డి బ్యాచ్, మీరు ఎన్ని మాట్లాడినా మీ అవినీతి గురించి మీ పార్టీ నాయకులే బహిరంగంగా మాట్లాడుతున్నారంటే, ఏ స్థాయిలో సర్వేపల్లిని దోచుకుంటున్నారో అర్థమవుతుంది. 316 పనులు 19కోట్ల 70 లక్షలు మంజూరు చేశామని చెబుతున్న మీరు, ఆ పనులు ఎక్కడెక్కడో అని ఆయా గ్రామాల రైతులకైనా తెలియపరిచారా!, గతంలో చేసిన పనులకు ఎఫ్డిఆర్ కింద మళ్లీ పనులు మంజూరు చేయించి, వాటికి దొంగతనంగా బిల్లులు చేసుకునేందుకు ప్రయత్నం చేసిన మాట వాస్తవమా కాదా! ఎఫ్‌డిఆర్ పేరుతో పనులు చేయకుండానే బిల్లులు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారని ఆ విషయాన్ని కాకాణి గోవర్ధన్ రెడ్డి బహిర్గతం చేయటంతో, ఇప్పుడు పనులు చేయలేదు అనుమతులు మాత్రమే వచ్చాయని నాలుక మడిచి మాట్లాడటం వాస్తవం కాదా! నీరు చెట్టు పథకం కింద పనులు చేయకుండానే, అగ్రిమెంట్లో ఉన్న కాంట్రాక్టర్ల పేరుతో కోట్లాది రూపాయలు దోచుకున్న నీచమైన చరిత్ర మీది కాదా! చివరికి లష్కర్లు రాత్రనకా, పగలనకా పనిచేసి, రైతులకు సాగునీరు అందించి, పంటలు పండించిన వారి లక్షల జీతాలను మీరు, మీ సాగునీటి అధ్యక్షుల అకౌంట్‌లో వేసుకొని స్వాహా చేసిన నీచ చరిత్ర మీది కాదా!. ఇలా చెప్పుకుంటూ పోతే సోమిరెడ్డి అవినీతి గురించి, రోజంతా సరిపోద్ది. అవినీతి, అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ సోమిరెడ్డి అయితే, నీతి, నిజాయితీలకు నిలువుటద్దం కాకాణి.

# “దిగజారిన కూటమి పాలన” : కాకాణి









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డితో తాడిపత్రి మాజీ శాసన సభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి, ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో కలిసి ములాఖాత్ అయిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి.

మాజీ మంత్రి కాకాణి స్క్రోలింగ్ పాయింట్స్:

కూటమి ప్రభుత్వ పాలన రోజురోజుకీ మరింత దిగజారుతుంది. చంద్రబాబు ప్రభుత్వం పిన్నెలి సోదరులను అక్రమ కేసులో అన్యాయంగా జైలుకు పంపారు. పిన్నెలి సోదరులను ఆధారం లేని కేసులో ఇరికించి, చంద్రబాబు ఆనందం పొందుతున్నాడు. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక, జగన్మోహన్ రెడ్డిని నమ్మిన వ్యక్తులపై, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి, చంద్రబాబు భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. కూటమి పాలనలో ఫ్లెక్సీలు కట్టినా, సోషల్ మీడియా పోస్టింగ్‌లు పెట్టినా కేసులు పెడుతున్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడేవారిపై కేసులు సృష్టించి మరీ, జైళ్లకు పంపుతున్నాడు. కూటమి నాయకులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. పిన్నెల్లి సోదరులు న్యాయస్థానాలపై నమ్మకం ఉంచి, ధైర్యంగా న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పిన్నెల్లి సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది.

కేతిరెడ్డి పెద్దారెడ్డి స్క్రోలింగ్ పాయింట్స్:

చంద్రబాబు ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను జైలుకు పంపడం తప్ప, మరేమీ చేయలేదు. రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా చంద్రబాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇరికిస్తున్నాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి తెలుగుదేశం నాయకులు పడుతున్న సంతోషం ఎక్కువ కాలం నిలబడదని గుర్తుంచుకోవాలి. తెలుగుదేశం నాయకులు, చంద్రబాబు అవలంభిస్తున్న విష సంస్కృతి తిరిగి వాళ్ళు అనుభవించకూడదని కోరుకోవాలి. మహానేత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను రూపుమాపారు. నేడు కూటమి పాలనలో జరుగుతున్న ఫ్యాక్షన్ రాజకీయాలకు చంద్రబాబు, లోకేష్‌లే కారణం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు. పిన్నెల్లి సోదరులు సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించి, కోర్టులో లొంగిపోయారు 18 ఏళ్ల కూటమి పాలనంతా అక్రమ కేసులు, అక్రమ నిబంధనలు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గోవర్ధన్ రెడ్డిపై 16 అక్రమ కేసులు పెట్టి, దుష్ట సంప్రదాయాన్ని తీసుకొని వచ్చారు. గోవర్ధన్ రెడ్డి తనపై పెట్టిన కేసులపై సిబిఐ విచారణ చేపట్టాలని ధైర్యంగా హైకోర్టును ఆశ్రయించారు. చంద్రబాబు ప్రభుత్వం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రమేయం లేని కేసులలో ముద్దాయిలుగా చిత్రీకరిస్తుంది. చంద్రబాబు ప్రభుత్వం ఒక కేసులో ముద్దాయిలను, తాము సృష్టించే అక్రమ కేసులో సాక్ష్యాలుగా కోర్టుల ముందు ప్రవేశపెడుతున్నారు. చంద్రబాబు రాష్ట్రంలో రాచరిక పాలనను అవలంభిస్తూ, మోనార్క్‌లా తయారయ్యాడు. చంద్రబాబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎన్ని దొంగ కేసులు పెట్టి, ఎన్నిసార్లు జైళ్లకు పంపినా, తిరిగి వచ్చి మరింత ఉత్సాహంతో చంద్రబాబు ప్రభుత్వంపై పోరాటం చేస్తారు.

చంద్రబాబు పెట్టే అక్రమ కేసులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భయపడేది ఉండదు. జగన్ 2.O పాలనలో అక్రమాలు చేసేవారు, కక్ష సాధింపులకు పాల్పడేవారు భయపడే విధంగా ఉంటుంది.

# 48వ వార్డులో అభివృద్ధి పనుల జాతర

## - వార్డులో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన గంకల



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** గ్రేటర్ విశాఖ 48వ వార్డు పరిధిలో పలు ప్రాంతాలలో శనివారం నాడు 48వ వార్డ్ కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ విస్తృత పర్యటన చేశారు. వార్డులో శనివారం ఉదయం నుంచి గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం నిర్వహిస్తూ సాయంత్రం వరకు వార్డులోనే పర్యటన చేసారు. ఈ సందర్భంగా వార్డులో గల పలు అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజలతో కలిసి పరిశీలించి అభివృద్ధి పనులలో నాణ్యత పరమైన లోపాలు లేకుండా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రధాన గెడ్డ నిర్మాణ పనులు, సామాజిక భవన నిర్మాణ పనులు, రోడ్డు నిర్మాణ పనులను గమనించారు. అనంతరం వార్డులో గల పలు ప్రధాన గెడ్డలలో ఎన్నో రోజులుగా పేరుకుపోయిన చెత్తను 10 మంది పారిశుధ్య కార్మికులతో శుభ్రత పనులు చేపట్టి చెత్తను పారిశుధ్య కార్మికులతో కలిసి మెగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ వార్డులో గల పలు ప్రాంతంలో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు పర్యటన చేయడం జరిగిందని, పలు ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని, వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రజలతో కలిసి పరిశీలించి అభివృద్ధి పనులలో నాణ్యత పరమైన లోపాలు లేకుండా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించడం జరిగిందని, ఇందులో భాగంగా వార్డు ప్రజల నుంచి వినతులు స్వీకరించినట్లు తెలిపారు. వార్డులో ఎంతో కాలం నుంచి చెత్త పేరుకుపోయిందని గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో పిర్యాదు అందిందని పారిశుధ్య కార్మికులతో కలిసి గెడ్డ శుభ్రత పనులు చేపట్టడం జరిగిందని వ్యర్థాలను తరలించినట్లు పేర్కొన్నారు. వార్డులో జరుగుతున్న సామాజిక భవన నూతన నిర్మాణం పనులను క్రేన్ సహాయంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని అడ్డంకులు తొలగించడం జరిగిందని, ముఖ్యంగా గతంలో కురిసిన వర్షాలకు ప్రధాన గెడ్డ కూలిపోవడం జరిగిందని ఆ విషయంపై జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి జీవీఎంసీ నిధులతో నూతన గెడ్డ నిర్మాణ పనులను ఈరోజు చేయడం జరిగిందని వార్డులో అభివృద్ధి పనుల జాతర జరుగుతుందని రానున్న రోజుల్లో వార్డును మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అందిస్తామని గంకల కవిత అప్పారావు యాదవ్ పేర్కొన్నారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు. వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల,అభివృద్ధి కార్యక్రమాల పట్ల మహిళ కార్పొరేటర్‌గా ముందుకు వచ్చి అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టి నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# సీతంలో ‘అపూర్వ భారత్’ ఉపన్యాసం - ప్రాచీన భారత ఇంజినీరింగ్, సాంకేతిక వైభవానికి అద్దం





**విజయనగరం, (రాజధాని వార్తలు):** సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (సీతం), విజయనగరంలో “అపూర్వ భారత్ – సనాతన భారతీయ సంప్రదాయంలోని శాశ్వత సాంకేతిక వారసత్వం” అనే అంశంపై ప్రముఖ జాతీయవాది, రచయిత మదన్ గుప్తా ప్రేరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, శాస్త్రం, సాంకేతికత, ఇంజినీరింగ్, గణితం, ఖగోళశాస్త్రం, వైద్యం, పట్టణ ప్రణాళిక, లోహశాస్త్రం, నీటి నిర్వహణ, నిర్మాణ కళ మరియు పరిపాలన శాస్త్రాల్లో ప్రాచీన భారతం శతాబ్దాల ముందంజలో ఉందని వివరించారు. ఆయన రచించిన అపూర్వ భారత్ గ్రంథంలోని అంశాలను ఉదహరిస్తూ, ప్రాచీన భారతీయ గ్రంథాలలో దాగి ఉన్న అద్భుత సాంకేతిక రహస్యాలను విద్యార్థులకు వివరిస్తూ వారిని ఉత్సాహపరిచారు. కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక భావనలు కూడా ప్రాచీన భారతీయ గ్రంథాల్లో మౌలిక స్థాయిలో ప్రతిఫలించాయని, అవి మానవుని అంతర్ముఖ ప్రయాణానికి దారి చూపాయని ఆయన తెలిపారు. “నేను ఎవరు?” అనే ఆత్మ జ్ఞాన ప్రశ్నకు సమాధానం వెతకడమే భారతీయ విజ్ఞాన సంప్రదాయ లక్ష్యమని అన్నారు. భారతదేశం తన మేధోసంపత్తి హక్కులను సరైన రీతిలో రక్షించుకోలేకపోవడం వల్ల పాశ్చాత్య దేశాలు భారత జ్ఞానాన్ని తమదిగా ప్రకటించుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2047 నాటికి వికసిత భారత్‌గా దేశాన్ని తీర్చిదిద్దే బాధ్యత జెన్-జడ్ విద్యార్థులదేనని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన డా. మజ్జి శశిభూషణరావు, సీతం డైరెక్టర్, భారతీయ సంస్కృతి, జ్ఞానవ్యవస్థలపై మదన్ గుప్తా రచించిన అనేక గ్రంథాలు విశేష ఆదరణ పొందాయని, అపూర్వ భారత్ ఆయన లోతైన జ్ఞానభాండాగారానికి నిదర్శనమని తెలిపారు. డా.డి.వి.రామమూర్తి, సీతం ప్రిన్సిపాల్, ప్రాచీన భారత విజ్ఞానాన్ని పునరుద్ధరించేందుకు ఈ గ్రంథం విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ పాఠకులకు అమూల్యమైనదని అన్నారు. తెలుగు భాషలో ఉండటంతో స్థానిక పాఠకులకు సులభంగా అర్థమయ్యేలా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పలు సందేహాలను నివృత్తి చేసుకుని, వ్యక్తిగత అభివృ ద్ధితో పాటు దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి దుర్గ బాలాజీ (చార్టర్డ్ అకౌంటెంట్), ఎన్.వెంకుగోపాలరావు (రాష్ట్ర కార్యదర్శి, హిందూ ధర్మ రక్ష సమితి), డా. సి.వి.కె. చైతన్య (సెంటూరియన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ & LEAD ఇండియా అకడమిక్ కోఆర్డి నేటర్), డా.ఎల్.సత్యవతి (లైబ్రేరియన్, సీతం)తో పాటు డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

# సంపాదకీయం

## జాతికి తలవంపులు తెచ్చే మాటలు

తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో హద్దులు చెరిగిపోతున్నాయి. ముతక భాషే వాడుక భాషగా మారింది. ఆయా పార్టీల ముఖ్య నాయకులకు ఒకరి పొడ మరొకరికి గిట్టడం లేదు. పరస్పరం గౌరవించుకునే సంస్కృతి స్థానంలో కక్షలు, కార్పణ్యాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారం కోల్పోవడానికి స్వయం కృతాపరాధమే కారణమన్న వాస్తవాన్ని విస్మరించి రాజకీయ ప్రత్యర్థులపై కక్షలు పెంచుకుంటున్నారు. రాష్ట్రాలు విడిపోయి పుష్కర కాలం అవుతున్నా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రాజకీయ సమీకరణాలు అక్కడా ఇక్కడా ప్రభావం చూపుతున్నాయి. అయితే ఈ రాజకీయ రొచ్చులో రెండు రాష్ట్రాల ప్రజల సఖ్యత మాత్రం పదిలంగా ఉండటం గమనార్హం! గత ఎన్నికల్లో తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అధికారాన్ని కోల్పోయారు. వారు ఇరువురూ అధికారంలో ఉన్నప్పుడు సఖ్యతతో మెలిగారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, తెలంగాణలో రేవంత్‌రెడ్డి అధికారంలో ఉన్నారు. ఈ ఇరువురు నాయకుల మధ్య కూడా సఖ్యత ఉంది. అయితే అధికారం కోల్పోయిన పార్టీలు అసహనంతో రగిలిపోతున్నాయి. ఇటు కేసీఆర్ అండ్ కోకు, అటు జగన్ అండ్ కోకు ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల పొడ గిట్టడం లేదు. రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులపాల్జేయడానికి కేసీఆర్ అండ్ కో-జగన్ అండ్ కో ఒకరికొకరు ఆదర్శంగా మెలుగుతుండటం విశేషం. నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యమేలిన ముతక భాష ఇప్పుడు తెలంగాణలోకి కూడా దిగుమతి అయింది. రప్పా రప్పా నరుకుతామని జగన్‌రెడ్డి మొదలెట్టిన రణన్నినాదాన్ని ఇప్పుడు భారత రాష్ట్ర సమితి నాయకులు కూడా అందిపుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాజాగా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దునుమాడారు. రేవంత్‌రెడ్డి సైతం నేను తక్కువ తిన్నానా అంటూ దుమ్మెత్తిపోశారు. ఆ వెంటనే మాజీ మంత్రి కేటీఆర్ రంగప్రవేశం చేశారు. ఈ క్రమంలో ఈ ముగ్గురూ భాష విషయంలో హద్దులు మీరారు. రెండేళ్లుగా చప్పుడు లేకుండా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగంలోకి దిగబోతున్నట్టు ప్రకటించడం చర్చనీయాంశమైంది. ఉన్నట్టుండి కేసీఆర్ క్రియాశీలం ఎందుకయ్యారంటూ కాంగ్రెస్ నాయకులు ఆరా తీయడం మొదలుపెట్టారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మళ్లీ ముడి సరుకుగా మార్చుకొని తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కూడా చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్లవుతోంది. ఇప్పుడు కూడా తెలంగాణ వాదం పని చేస్తుందా? తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే హక్కులు ఉన్నాయా? కాంగ్రెస్, బీజేపీలకు హక్కులు లేవా? ఆ పార్టీల నాయకులు తెలంగాణ వారు కాదా? కాంగ్రెస్ కానీ, బీజేపీ కానీ తెలంగాణ హక్కులను పణంగా పెడతాయా? వంటి ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నం అవుతాయి. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ వేడి పుట్టించడానికి వెనుక ఉన్న కారణాల విషయానికి వద్దాం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగే వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. అయితే బీఆర్ఎస్ తన సిట్టింగ్ స్థానాన్ని ఈ ఉప ఎన్నికలో కోల్పోయింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు కొంత డీలా పడ్డాయి. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార మార్పిడి జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. దీంతో తాను మౌనంగా ఫాంహౌజ్‌కే పరిమితమైతే పార్టీ శ్రేణులు నీరసపడతాయని కేసీఆర్ భావించి ఉండవచ్చు. తాను బయటకు రావాలంటే ఏదో ఒక రాజకీయ అంశం కావాలి కనుక, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. తన గురువైన చంద్రబాబు మెప్పు పొందడానికి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ అండ్ కో ఆరోపించడం ప్రారంభించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా కష్టం వచ్చినప్పుడల్లా చంద్రబాబును తెర మీదకు తెచ్చి రాజకీయంగా లాభపడటానికి అలవాటు పడిన ఆ పార్టీ పుష్కర కాలం తర్వాత కూడా అదే పంథాను ఎంచుకుంది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి కేసీఆర్ రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో ఆ పప్పులు ఉడకకపోగా తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు గంపగుత్తగా కాంగ్రెస్‌కు మళ్లింది. తెలంగాణ రాజకీయాల్లో నేరుగా కాలు పెట్టకూడదని చంద్రబాబు నిర్ణయించుకోవడంతో కేసీఆర్‌కు దెబ్బపడింది. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పాట అందుకున్నారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రం కర్ణాటక రాష్ట్రానికి దిగువన, ఆంధ్రప్రదేశ్‌కు ఎగువన ఉంది. నీళ్ల విషయంలో అన్యాయం చేస్తే గీస్తే కర్ణాటక చేయగలుగుతుంది. ఆల్మట్టి ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుకుంటూ పోతే జూరాల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గిపోతుంది. అంతే గానీ, దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ ఏమి నష్టం చేయగలుగుతుంది? ప్రభుత్వాలు కుమ్మక్కయినా తమను కాదని దిగువకు నీటిని తరలించడాన్ని రైతులు సహిస్తారా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి.

# పర్యావరణ సుస్థిరతపై పరిశోధన : సుధా పులిమికి పీహెచ్‌డీ ప్రదానం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో పరిశోధక విద్యార్థిని సుధా పులిమి ప్రతిష్టాత్మకమైన పీహెచ్‌డీ పట్టాను సాధించారు. శనివారం విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆమెకు అధికారికంగా పట్టాను అందజేశారు. పరిశోధన ముఖ్యాంశాలు: సుధా పులిమి "A Study on Green Initiatives of Organizations on Environmental Sustainability" (పర్యావరణ సుస్థిరతపై సంస్థల హరిత కార్యక్రమాల అధ్యయనం) అనే కీలక అంశంపై తన పరిశోధనను నిర్వహించారు. బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగ అధ్యాపకులు ఆచార్య సుజా ఎస్. నాయర్ పర్యవేక్షణలో ఆమె ఈ పరిశోధనా గ్రంథాన్ని సమర్పించారు. వీసీ ప్రశంసలు: ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశోధనలోని ప్రాముఖ్యతను వివరించారు: సమాజ శ్రేయస్సు: పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పరిశోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, అవి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భవిష్యత్ మార్గదర్శి: గ్రీన్ ఇనిషియేటివ్స్‌పై సుధా పులిమి చేసిన కృషి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రశంసించారు. వర్సిటీల పాత్ర: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా కే సునిత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, విభాగ అధిపతి డా.జి.సాయి స్రవంతి, అధ్యాపకులు డా.జడ్డా విజేత, డా.పి.చెంచు చెడ్డి, ఎంఎస్.గాయత్రి అనుపమ, డా.పి.శ్రీవల్లి, డా.లెక్కల అరుణ, సుధా పులిమిని అభినందించారు.

# బీసీల సంక్షేమానికి కృషి చేస్తా


## - బీసీ సంఘం నాయకుడు అక్కరమాని

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ నగరంలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీల సంక్షేమానికి తన వంతుగా గట్టిగా కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘం నాయకుడు, టీడీపీ సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు పేర్కొన్నారు. శనివారం నగరంలోని హనుమంతవాక వద్ద నున్న అక్కరమాని వెంకటరావు కార్యాలయంలో అతని జన్మ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉన్న బీసీ సామాజిక వర్గం తనను బాగా అభిమానిస్తోందని, వారి సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. వారు తన పట్ల చూపిస్తున్న అభిమానానికి తాను ఎల్లప్పుడూ వారికి కృతజ్ఞతగా ఉంటా నన్నారు. తన జన్మ దినం సందర్భంగా తనను అభినందించడానికి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం నాయకులు, సంఘం సభ్యులను ఆయన పేరు పేరున వారి క్షేమ సమాచారాలు అడిగి తెలుసు కున్నారు. తన ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నవంబర్ 5వ తేదీన రాధా మహోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. ఈ జన్మ దినోత్సవ కార్యక్రమంలో తోటగరువు సంఘం గౌరవ అధ్యక్షుడు ఒమ్మి చిన్నారావు, నగర టీడీపీ ఉపాధ్యక్షుడు బొట్ట వెంకట రమణ, తూర్పు టీడీపీ మహిళా అధ్యక్షురాలు పల్లా ఉమారాణి, పెందుర్తి



వ్యవసాయ కమిటీ చైర్మన్ సింహాచలం, యల్లాజీ, జన సేన నాయకుడు గరికిన వెంకట్, టీడీపీ నాయకుడు రమణ తదితరులు హాజరై అక్కరమాని వెంకట రావును శాలువాలు, పూల బొకెలతో ఘనంగా సత్కరించారు.

# సేవ్ - కే జీ హెచ్ : ప్రియాంక దండి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఉత్తరాంధ్ర పేద ప్రజల సంజీవని కే జీ హెచ్, రోజుకి సుమారు 2500 మందికి పైగా ఓపి నమోదు అవుతారని, 20 పైగా పెద్ద ఆపరేషన్లు అవుతాయని, నేను గతంలో పలుమార్లు కే జీ హెచ్‌కి వెళ్ళాను, అక్కడ పరిస్థితులు చూసి బాధ కలిగి సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జేడీ ఫౌండేషన్ ద్వారా "సేవ్ కేజీహెచ్" నినాదంతో సుమారు జేడీ ఫౌండేషన్ మరియు లిటిల్ హాండ్స్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా 10 లక్షల రూపాయలతో కేజీహెచ్‌లో పలు వార్డులలో మరమ్మత్తు పనులు చెప్పటామని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి తెలిపారు. పలువులు వ్యాపార ప్రముఖులు మా ద్వారా ఆసుపత్రికి ఫ్యాన్లు, లైట్లు, రోటరీ క్లబ్ సహకారంతో 70 వీల్ చైర్లు అందించామని ఆమె తెలిపారు. ఆర్ఓ ప్లాంట్ మరమ్మత్తు చేసాము, పాత్ర ఇండియా వారు 5 లక్షల విలువ చేసే పరికరాలు ప్రసూతి విభాగానికి తమ సిఎస్ఆర్ నిధులతో అందించారు. అప్పటి కలెక్టర్ మల్లికార్జున స్పందించి,తమ నిధులు 50 లక్షలు కేటాయించి ఐసీయూ నవీకరించారు. కేజీహెచ్‌లో ఉన్న సమస్యలను అప్పటి ప్రభుత్వ సలహాదారుడు (నాడు-నేడు) కి, ప్రస్తుత తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ అకునూరి మురళి దృష్టికి తీసుకు వెళ్లగా మా సహకారంతో అప్పటి కేజీహెచ్ సూపరింటెండెంట్ మైథిలితో మాట్లాడి కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేయగా ఆసుపత్రి పై నివేదిక తయారు చేసి పంపారు వెంటనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించి ఆసుపత్రి అభివృద్ధికి 600 కోట్లు ఆమోదించారు. అమలు కావడంలో జాప్యం జరగడంతో ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం జరిగిపోయిందని, అప్పటి శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు కూడ మేము చేపట్టిన కార్యక్రమంలో పాల్గొని, జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము చేసిన పని అభినందించి, నాకు కేజీహెచ్‌పై బాధ్యత ఉంది. మా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే కే జీ హెచ్‌ని అభివృద్ధి చేస్తామని హామి ఇచ్చారు, ఇప్పుడు ఆ బాధ్యత కేంద్రమంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు మరియు ప్రస్తుత స్థానిక శాసనసభ్యుడు వంశీ కృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ తీసుకొని నిధులు తీసుకువచ్చి కేజీ హెచ్‌లో సిదిలావస్థలో ఉన్న భవనాలు తొలగించి నూతన భవనాలు నిర్మించే బాధ్యత తీసుకోవాలని ప్రియాంక ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

# రాజ్యసభ సభ్యులు బాబురావుకు మాజీ ఎంపీ అనురాధ సన్మానం

**అల్లవరం, (రాజధాని వార్తలు):** రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావును అమలాపురం మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి కేంద్ర కమిటీ సభ్యులు చింత అనురాధ సన్మానించారు. వైఎస్ ఆర్సిపి రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు అల్లవరం మండలం మొగళ్లమూరులోని చింతా అనురాధ నివాసానికి వచ్చిన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా యోగక్షేమాలు తెలుసుకున్న బాబురావు పార్టీ బలోపేతంపై ఇరువురు చర్చించుకున్నారు. అనంతరం బాబురావును అనురాధ దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొనుకు గౌతమి, ఎంపీపీ ఇళ్ల శేషారావు, సర్పంచ్‌లు రాపాక విజయలక్ష్మి, బర్రె సీతారత్నం, అంబికా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాలుని వైద్యానికి విద్యార్థుల సహాయం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** సామర్లకోట బలుసులపేటకు చెందిన బాలుడు పేరూరి సాయికుమార్ వైద్యానికి అయ్యే అధిక ఖర్చుల నిమిత్తం దాతల సహాయం కోసం మీడి యాలలో వచ్చిన వార్తలకు స్పందించిన, పెద్దాపురం పట్టణ ప్రతిభ విద్యానికేతన్ విద్యార్థులు, ఆ బాలుడు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరగాలని ఆకాంక్షిస్తూ, వారి వంతు సహాయంగా తల్లిదండ్రులు నుంచి సమీకరించిన నగదు రూ. 80,300లు, రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను పాఠశాల అసెంబ్లీలో విద్యార్థి నాయకులు, డైరెక్టర్ ఎస్.వి.వి.జి. ప్రకాష్, కరస్పాండెంట్ సుధారాణి ప్రకాష్, ప్రిన్సిపాల్ టి.అరుణ, వైస్-ప్రిన్సిపాల్ ఎస్. దుర్గాభవాని చేతుల మీదుగా ఆ బాలుని తల్లిదండ్రు లకు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బాలుడు త్వరగా కోలుకుని తిరుగాడాలని ఆకాంక్షిస్తున్నామని, తల్లిదండ్రులను ధైర్యంగా ఉండమని తెలియచేశారు. పెద్దాపురం, సామర్లకోటలోని ప్రతిభ పాఠశాలల విద్యార్థులు కలిసి మొత్తంగా 1,50,300 రూపాయలు ఆ బాలునికి వైద్యానికి అందించినట్లు ఎస్.వి.వి. జి. ప్రకాష్ తెలిపారు.

# తాటిపూడి రిజర్వాయర్‌లో రెండో దశ బోట్ షికార్ కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్


## - పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది - జిల్లాలో పర్యాటకులు తాటిపూడి రిజర్వాయర్ బోర్డ్ షికారు కార్యక్రమం ఆస్వాదించాలి

**గంట్యాడ (గజపతినగరం), (రాజధాని వార్తలు):** గజపతినగరం నియోజకవర్గ గంట్యాడ మండలంలోని తాటిపూడి రిజర్వాయర్‌లో వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోటు షికారు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పది బోట్లను, రెండు టూరిజం స్థాళ్ళను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. గత కొంతకాలంగా తాటిపూడి రిజర్వాయర్‌లో వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ఆధ్వర్యంలో బోట్ షికారు కార్యక్రమాలు జరుగుతున్న విషయం విధితమే. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రెండవ దశ బోటు షికారు పనులకు ఆ సంస్థ చేపట్టింది. ఇందులో భాగంగా 19 సీట్లతో కూడిన వాటర్ ట్యాక్సీ, ఆరు సీట్లతో కూడిన స్పీడ్ బోట్, 12 సీట్లతో కూడిన గలాక్ట్రిడ్జ్ బోట్, 6 సీట్లతో కూడిన వర్లాండో బోట్, రెండు సీట్లతో కూడిన ఓషన్ కయాక్ బోట్లు నాలుగు, రెండు స్వీట్ తో కూడిన వాటర్ రిక్షాలను రెండింటి ద్వారా బోటు శిఖారు కార్యక్రమాలు ఈ రోజు నుంచి ప్రారంభం అయ్యాయి. వీటి ప్రారంభోత్సవ అనంతరం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని ఇచ్చి, ఉపాధి అవకాశాలను పెంచే రంగాలలో పర్యాటక రంగం మొదటిదని, ఆ రంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా తాటిపూడి రిజర్వాయర్‌లో బోట్ షికార్ కార్యక్రమాలకు తమ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. ఈ రిజర్వాయర్‌లో బోట్ షికారు కార్యక్రమాలు ప్రారంభించడం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆహ్లాదాన్ని, వినోదాన్ని పంచడమే కాకుండా, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని ఆయన తెలియజేశారు. జిల్లాలో పర్యాటకులను ఆకర్షించేందుకు ఉన్న అవకాశాలలో తాటిపూడి రిజర్వాయర్ బోట్ షికారు కార్యక్రమాలు ప్రధమమైనవని, వీటిని జిల్లాలోని పర్యాటకులు వినియోగించుకుని తమ కుటుంబాలతో సహా ఆహ్లాదమైన వాతావరణంలో వినోదాన్ని ఆస్వాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాటిపూడి రిజర్వాయర్ సాగునీటి సంఘం అధ్యక్షుడు, పలువురు పర్యట శాఖ అధికారులు, వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పెన్సిల్ ఆర్ట్‌ను కలెక్టర్‌కు అందజేసిన సోమా పద్మా రత్నం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం దోర్నాల వీధి నందు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకి నెల్లూరు జిల్లా మనుబోలు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రముఖ సూక్ష్మ చిత్రకారుడు తెలుగు పండిట్ సోమా పద్మరత్నం కలెక్టర్ వచ్చిన అతి తక్కువ సమయంలో జిల్లాలో ప్రజారంజకముగా అందరి సమస్యలపై స్పందిస్తూ పరిపాలనా చక్కగా చేస్తున్న సందరాన్నీ పురస్కరిం చుకొని వారికి పెన్సిల్ ఆర్ట్‌ను మరియు వారి కుటుంబానికి సంబంధించిన కీ చైన్ ఇవ్వడం జరిగింది. తొమ్మిదేళ్ల కాలంలో దాదాపుగా 2000 చిత్రాలకు పైగా సమాజంలోని ప్రముఖులకు జాతీయ అంతర్జాతీయ దినోత్సవం సంబంధించిన చిత్రాలను ఆకులపై పండ్లపై పప్పులపై కాదేది చిత్రాలకు అనర్హం అంటూ దాదాపుగా ప్రతి సాధనాల పైన పెద్ద చిత్రాలను చిన్న చిత్రాలను గీస్తూ పత్రికలలో ప్రచురణ కాబడుతూ చిత్రకళను దిగ్విజయంగా పూర్తి చేస్తూ నేటికీ తొమ్మిది సంవత్సరాల కాలం పూర్తి అయిన సందర్భంగా మన నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు వారి చిత్రాన్ని పెన్సిల్ ఆర్ట్‌గా వేసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో కలెక్టర్ స్పందిస్తూ పిల్లలకు కూడా నేర్పించండి అని సలహా ఇవ్వడం జరిగింది. సోమా పద్మా రత్నం.

# ‘రాజు వెడ్స్ రాంబాయి’ అసలు లెక్కలివే.. బన్నీ వాసు



ఈ మధ్య కాలంలో చిన్న సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి సక్సెస్ రేటును అందుకుంటున్నాయి. కంటెంట్ కొత్తగా ఉంటే చాలు ప్రేక్షకులు ఆదరిస్తారని ‘రాజు వెడ్స్ రాంబాయి’ మరోసారి నిరూపించింది. అయితే బయట కనిపిస్తున్న విజయం వెనుక కొన్ని ఆశ్చర్యకరమైన నిజాలు ఉన్నాయి. సినిమా హిట్ అని అందరికీ తెలుసు కానీ, అది ఏ ఏరియాలో ఎంత వసూలు చేసిందనే విషయంలో మాత్రం చాలా మందికి క్లారిటీ లేదు. లేటెస్ట్‌గా ఈ సినిమా డిస్ట్రిబ్యూటర్స్ బన్నీ వాసు, వంశీ నందిపాటి ఓ ఇంటర్వ్యూలో అసలు లెక్కలు బయట పెట్టారు. సాధారణంగా ఒక సినిమా హిట్ అయితే అన్ని ఏరియాల్లోనూ ఒకేలా ఆడుతుందని అనుకుంటాం. కానీ ‘రాజు వెడ్స్ రాంబాయి’ విషయంలో జరిగింది వేరు. ఈ సినిమా కేవలం ఒక ప్రాంతం ప్రేక్షకులను మాత్రమే విపరీతంగా ఆకట్టుకుంది. మిగిలిన చోట్ల అంత ప్రభావం చూపించలేదు. ముఖ్యంగా డిస్ట్రిబ్యూటర్స్ చెప్పిన లెక్కలు వింటే, ఒక చిన్న సినిమాకు ఇంతటి వసూళ్లు సాధ్యమేనా అనిపించక మానదు. ఆ వివరాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా నైజాం ఏరియాలో ఈ సినిమా సృష్టించిన విధ్వంసం మామూలుగా లేదు. బన్నీ వాసు చెప్పిన దాని ప్రకారం.. కేవలం నైజాంలోనే ఈ సినిమా దాదాపు 13 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో షేర్ విలువ సుమారు 6 కోట్ల వరకు ఉంటుంది. అసలు ఏమాత్రం స్టార్ కాస్ట్ లేని ఒక చిన్న సినిమాకు నైజాంలో 13 కోట్ల గ్రాస్ రావడం అంటే అది మామూలు విషయం కాదని, అది తమకు కూడా పెద్ద సర్ప్రైజ్ అని బన్నీ వాసు పేర్కొన్నారు. నైజాంలో ఇంతలా ఆదరణ దక్కించుకున్న ఈ చిత్రం, ఓవర్సీస్‌లో మాత్రం పూర్తిగా నిరాశపరిచింది. అమెరికాలో ఈ సినిమాకు వచ్చిన రెవెన్యూ జీరో అని బన్నీ వాసు కుండబద్దలు కొట్టారు. అక్కడ కేవలం 50 వేల నుండి 60 వేల డాలర్లు మాత్రమే వచ్చాయని, అది కేవలం సినిమా రిలీజ్ ఖర్చులకే సరిపోయిందని వంశీ నందిపాటి తెలిపారు. నైజాం ఆడియన్స్‌కు నచ్చిన ఈ నేటివిటీ, అమెరికా ప్రేక్షకులకు అంతగా కనెక్ట్ కాలేదని అర్థమవుతోంది. ఇదే సమయంలో వారు ‘లిటిల్ హార్ట్స్’ సినిమా గురించి కూడా ప్రస్తావించారు. ‘రాజు వెడ్స్ రాంబాయి’కి పూర్తి భిన్నంగా ‘లిటిల్ హార్ట్స్’ సినిమా ఓవర్సీస్‌లో అదుతేమైన విజయం సాధించింది. ఆ సినిమా అక్కడ 1 మిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. అంటే ఒక సినిమా లోకల్ మాస్ ఆడియన్స్‌కి నచ్చితే, మరో సినిమా క్లాస్ ఆడియన్స్‌కి, ఎన్నారైలకు నచ్చుతుందని ఈ రెండు సినిమాల ఫలితాలు నిరూపిస్తున్నాయి. ‘రాజు వెడ్స్ రాంబాయి’ ఓవర్సీస్‌లో రాణించకపోయినా, నైజాం వసూళ్లతోనే సేఫ్ జోన్‌లోకి వచ్చేసింది.

ఆంధ్రాలో కూడా పర్వాలేదనిపించినా, నైజాం రేంజ్ వసూళ్లు మాత్రం రాలేదు. ఏది ఏమైనా ఒక చిన్న సినిమాకు 13 కోట్ల గ్రాస్ ఒక్క ఏరియా నుంచే రావడం అనేది ఇండస్ట్రీలో చెప్పుకోదగ్గ విశేషం. కంటెంట్ ఎవరికి కనెక్ట్ అయితే అక్కడ కాసుల వర్షం కురుస్తుందని ఈ సినిమా రుజువు చేసింది.

# గుర్తుపట్టలేని లుక్‌తో షాక్ ఇచ్చిన లెజెండ్!



సినిమాల్లో నటీనటులు తమ పాత్రల కోసం ఊహించని స్థాయిలో మేకోవర్ అవ్వడం సహజం. కానీ కొన్ని సార్లు ఆ మేకోవర్ చూస్తే అసలు గుర్తు పట్టలేనంతగా మారిపోతుంటారు. లేటెస్ట్‌గా టాలీవుడ్ స్టైలిష్ విలన్ ఒకరు అలాంటి లుక్ తోనే ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆ పోస్టర్ చూసిన ప్రతి ఒక్కరూ.. ‘ఈయన నిజంగా జగపతిబాబేనా?’ అని ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం ఆ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం ‘పెద్ది’. ఇప్పటికే టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో అంచనాలు పెంచేసిన చిత్ర బృందం, చికిరి పాటతో కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది. ఇక లేటెస్ట్‌గా కాస్టింగ్ విషయంలోనూ ఆసక్తిని రేపుతోంది. సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న జగపతిబాబు లుక్ ను మేకర్స్ రివీల్ చేశారు. ఎప్పుడూ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో, రిచ్‌గా, స్టైలిష్‌గా కనిపించే జగ్గూభాయ్ ఇందులో పూర్తిగా డీ గ్లామర్ లుక్ లో దర్శనమిచ్చారు. ఈ సినిమాలో ఆయన ‘అప్పలసూరి’ అనే పాత్రలో కనిపిస్తున్నారు. చింపిరి జుట్టు, కళ్ళజోడు, మాసిన గడ్డం, పాత చొక్కాతో ఆయన కనిపిస్తున్న తీరు చూస్తుంటే.. ఇది కచ్చితంగా చాలా రఫ్ అండ్ రస్టిక్ పాత్ర అని అర్థమవుతోంది. రంగస్థలంలో ప్రెసిడెంట్ గారి పాత్రతో భయపెట్టిన జగపతిబాబు, ఇందులో అంతకు మించిన ఇంటెన్సిటీతో కనిపిస్తున్నారని పోస్టర్‌తో క్లారిటీ వచ్చింది. స్వయంగా రామ్ చరణ్ ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ జగపతిబాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. “ఆయన స్క్రీన్ మీద పండించే ఇంటెన్సిటీకి సాటిలేరు. మా పెద్ది సినిమాలో అప్పలసూరి పాత్రలో జగ్గూభాయ్ గారు నటిస్తుండటం చాలా సంతోషంగా ఉంది” అంటూ ట్వీట్ చేశారు. హీరోనే ఇంతలా హైలైట్ చేస్తున్నాడంటే, ఆ పాత్ర సినిమాకు ఎంత కీలకం అనేది ఊహించుకోవచ్చు. నెటిజన్లు అయితే ఈ లుక్ చూసి షాక్ అవుతున్నారు. మొదట చూడగానే చాలామంది అసలు గుర్తుపట్టలేకపోయారు. కళ్ళల్లో ఆ సీరియస్ నెస్, ముఖంలో ఆ గాంభీర్యం చూస్తుంటే బుచ్చిబాబు ఏదో గట్టిగానే ప్లాన్ చేసినట్లున్నారు. విలనిజం పండించడంలో తనకంటూ ఒక కొత్త రూట్ క్రియేట్ చేసుకున్న జగపతిబాబు, అప్పలసూరి పాత్రతో మరో మెట్టు ఎక్కడం ఖాయం అనిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అప్పటి వరకు ఇలాంటి సర్‌ప్రైజ్‌లు ఇంకెన్ని వస్తాయో చూడాలి. ఏది ఏమైనా ఈ లుక్ మాత్రం సినిమాపై ఉన్న బజ్‌ను అమాంతం పెంచేసింది.

# మృణాల్ ఖాతాలో అదొక్కటే ఎందుకు..?



స్మాల్ స్క్రీన్ నుంచి సిల్వర్ స్క్రీన్‌కి అప్గ్రేడ్ అయ్యి ఆల్రెడీ బాలీవుడ్ లో సినిమాలు చేస్తున్న మృణాల్ ఠాకూర్ కి తెలుగులో సీతారామం సినిమా పడటం ఆమె కెరీర్‌ని మరింత క్రేజీగా మారింది. సీతారామంతో టాలీవుడ్‌లో అమ్మడికి మంచి క్రేజ్ పెరిగింది. ఆ తర్వాత హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ సినిమాలు చేసింది. ఐతే హాయ్ నాన్న వర్క్ అవుట్ అవ్వగా ఫ్యామిలీ స్టార్ మిస్ ఫైర్ అయ్యింది. ఆ సినిమా తర్వాత మృణాల్ మరో తెలుగు ఆఫర్ అందుకోలేదు. ఫైనల్‌గా అడివి శేష్ డెకాయిట్‌లో ముందు శృతి హాసన్‌ని అనుకున్న రోల్‌కి ఆమె ఎగ్జిట్ అవ్వడంతో మృణాల్ వచ్చి చేరింది. ఐతే డెకాయిట్ తో నెక్స్ట్ ఇయర్ మార్చిలో ప్రేక్షకుల ముందుకు వస్తుంది మృణాల్ ఠాకూర్. అందానికి అందం, నటనకు నటన రెండు ఉన్నా కూడా తెలుగులో 3 సినిమాలు చేసి అందులో రెండు హిట్లు పడినా చివరగా వచ్చిన ఫ్లాప్ సినిమా వల్ల మృణాల్‌కి తెలుగు ఆఫర్లు రావట్లేదు. తన దాకా వచ్చిన కొన్ని కథలను కూడా మృణాల్ కాదనేసిందన్న టాక్ కూడా ఉంది. ఐతే మృణాల్ అసలు ఎలాంటి సినిమాల్లో నటించాలని అనుకుంటుందో తెలియాల్సి ఉంది. సీతారామం, హాయ్ నాన్న రెండు సినిమాల్లో హీరోకి ఏమాత్రం తగ్గని పాత్రలో ఇంకా చెప్పాలంటే స్టోరీలో హీరోయిన్ రోల్ చాలా కీలకంగా మారాయి. ఫ్యామిలీ స్టార్‌లో ఆ టైప్ కాదు ఓ సగటు హీరోయిన్‌గానే చేసింది. సో మృణాల్‌ని అలా బలమైన రోల్స్‌లోనే చూడాలని ఆడియన్స్ భావిస్తున్నారు. అడివి శేష్‌తో చేస్తున్న డెకాయిట్ మృణాల్‌కి మరోసారి లక్ కలిసి వచ్చేలా ఉంది. సినిమాలో ఆమె లుక్స్ ఎట్రాక్ట్ చేస్తున్నాయి. ఇక అడివి శేష్ సినిమా అంటే ష్యూర్ షాట్ హిట్ అన్నట్టే లెక్క. సో మృణాల్‌కి మరో హిట్ పడినట్టే అని చెప్పుకుంటున్నారు. ఐతే డెకాయిట్ తర్వాత నెక్స్ట్ సినిమా ఏంటన్నది తెలియలేదు.

మృణాల్ ఠాకూర్ మాత్రం కెరీర్‌లో సినిమాలు కౌంటింగ్ లెక్క కాదు ఎలాంటి సినిమాలు చేశామ న్నదే లెక్క అంటుంది. బాలీవుడ్‌లో తనకు ఉన్న గ్లామర్ ఇమేజ్‌ని సౌత్‌లో అదే తెలుగులో మంచి రోల్స్ చేస్తూ ఇమేజ్‌ని మార్చుకునే ప్రయత్నాలు చేస్తుంది అమ్మడు. డెకాయిట్ రిజల్ట్‌తో పాటు అమ్మడు నెక్స్ట్ చేసే సినిమాల మీదే మృణాల్ ఠాకూర్ ఫోకస్ చేస్తుంది. టాలీవుడ్‌లో స్టార్ స్టేటస్ కోసం ఎదురుచూస్తున్న మృణాల్ తనకు ఆ కేపబిలిటీ ఉందని ప్రూవ్ చేసుకున్నా కూడా ఎక్కడో ఇంకా డౌట్ కొడుతుంది. అందుకే డెకాయిట్ సక్సెస్‌తో మరోసారి తన సత్తా చాటాలని చూస్తుంది మృణాల్. నెక్స్ట్ సినిమాల విషయంలో కూడా త్వరలో ఒక డెసిషన్ తీసుకుంటుందని తెలుస్తుంది.

# కాపీ కొట్టిన నిధి.. ఆ రోజులను గుర్తు చేసిందిగా!



ఒకప్పుడు ప్రాంతీయ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నిధి అగర్వాల్.. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ పాన్ ఇండియా స్టార్‌గా మారే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ మారుతీ దర్శకత్వంలో రెబెల్ స్టార్ ప్రభాస్ తాజాగా నటిస్తున్న చిత్రం ది రాజా సాబ్. భారీ అంచనాల మధ్య 2026 జనవరి 9వ తేదీన పాన్ ఇండియా భాషల్లో సంక్రాంతి సందర్భంగా విడుదల కాబోతోంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో అటు ప్రమోషనల్ కార్యక్రమాలను వేగంగా చేపట్టిన చిత్ర బృందం.. మరొకవైపు హైదరాబాదులో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించింది. ఇదిలా ఉండగా డిసెంబర్ 1న లులూ మాల్‌లో ది రాజాసాబ్ సినిమా నుంచి పాట విడుదల చేయగా.. ఆ సందర్భంగా అభిమానులు నిధి అగర్వాల్‌ను చుట్టుముట్టారు. ముఖ్యంగా ఆమెను ఇబ్బందులకు గురి చేశారు. ఈ ఘటనపై పోలీసులు కూడా కేసు నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. అంతేకాదు ఈ ఘటనను ఉద్దేశించి నటుడు శివాజీ మహిళల దుస్తులపై చేసిన కామెంట్లు ఇప్పటికీ వివాదంగా మారాయి. ఇక లులూ మాల్ ఘటన తర్వాత ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి అత్యంత కట్టుదిట్టమైన సెక్యూరిటీ మధ్య ఈవెంట్‌కి హాజరయ్యింది నిధి అగర్వాల్.. ఇక్కడ కూడా తన అందాలతో అభిమానులను ఆకట్టుకుంది. ఇకపోతే ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి సంబంధించిన కొన్ని ఫోటోలను నిధి అగర్వాల్ షేర్ చేసింది. అందులో ఆమె లవ్ సింబల్ ఫోజు ఇస్తూ పంచుకున్న కొన్ని ఫోటోలను అభిమానులు పరిశీలించి ఎక్స్ వేదికగా స్పందించారు. నిధి అగర్వాల్ షేర్ చేసిన ఫోటోలలో లవ్ ఫోజ్ ఇస్తున్న ఫోటో హైలెట్గా నిలిచింది. అందులో ఆమె చేతిలో ఏదో రాసుకున్నట్టు ఉంది. ఇది చూసిన ఒక నెటిజన్ ట్విట్టర్ వేదికగా ఈ ఫోటోని షేర్ చేస్తూ.. “మీరు చేతిలో ఏదో రాసుకున్నారు. అత్యుత్సాహంతో అడగకుండా ఉండలేకపోతున్నాను. మీరు చేతుల్లో అలా రాసుకున్న విషయాన్ని చూస్తుంటే.. నాకు నా చిన్ననాటి రోజులు గుర్తుకొస్తున్నాయి” అంటూ కామెంట్ చేశారు. అయితే దీనిని రీ ట్వీట్ చేస్తూ..” అయ్యో మళ్లీ దొరికిపోయానే” అంటూ కామెంట్ చేసింది నిధి అగర్వాల్. ఇది చూసిన చాలామంది నెటిజన్లు కూడా నిజమే.. మనం చిన్నప్పుడు ఎగ్జామ్స్ టైం లోనో లేక మరేదైనా టైంలో ఇలా చేతుల్లో రాసుకునే వాళ్ళం అంటూ తమ చిన్ననాటి రోజులను గుర్తు చేసుకుంటున్నారు. మొత్తానికైతే నిధి అగర్వాల్ చేసిన ఈ పోస్ట్ ఇప్పుడు అందరికీ తమ జ్ఞాపకాలను గుర్తు చేసింది అని అభిమానులు కూడా కామెంట్లు చేస్తూ ఉండడం గమనార్హం. అయితే ఆమె తన చేతిలో ఏం రాసుకుంది అనే విషయాన్ని మాత్రం బయట పెట్టలేదు.

# రూ.2.23 కోట్లతో పశువుల షెడ్లు : భీమిలి ఎమ్మెల్యే గంటా



**ఆనందపురం, (రాజధాని వార్తలు):** రైతాంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండలం ఎల్.వి. పాలెంలో పశువుల షెడ్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ పాడి ద్వారా గ్రామీణ రైతుల ఆదాయాన్ని పెంచడానికి పశువుల షెడ్ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. 5 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు ఒక్కో పశువు షెడ్ కు రూ.2 లక్షల వరకూ ఆర్థిక సాయాన్ని అందజేశామని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాల్లో మొత్తం 112 షెడ్లకు రూ. 2.23 కోట్లు విడుదల చేశామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు.. ప్రోత్సాహకాలు.. వినియోగించుకోవాలని రైతులను కోరారు. పశు గ్రాసాన్ని పెంచుకోవడానికి విత్తనాలు, ఎరువులపై నూరు శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, బమ్మిడి ఉమ, లొడగల వెంకట్రావు, తమ్మిన అప్పలరాజు, లొడగల వెంకట రమణ, తారక్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరాయగూడెం గ్రామ ఎంపిటీసీ గుత్తుల శ్రీరామమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు





**అయినవిల్లి, (రాజధాని వార్తలు):** శంకరయగూడెం గ్రామ ఎంపీటీసీ, గుత్తుల శ్రీరామమూర్తి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పి.గన్నవరం నియోజకవర్గం కో ఆర్డినేటర్ అయినవిల్లి మండలం, జడ్పీటీసీ సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీనుబాబు, బొక్కా కామేశ్వరరావు, కుడుపూడి రామకృష్ణ, వాసంశెట్టి పుల్లంశెట్టి, కడలి భూపతి, గంజి బుజ్జి మట్టపర్తి స్వామి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

## - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### - దత్తిరాజేరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్






**దత్తిరాజేరు (గజపతినగరం), (రాజధాని వార్తలు):** ప్రజా దర్బార్‌లో సామాన్య ప్రజల నుంచి వస్తున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని, అధికార యంత్రాంగం సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంత్రి శ్రీనివాస్ శనివారం దత్తిరాజేరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ప్రజల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్యహించటం జరుగుతుందని తెలియజేశారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి 116 అర్జీలు వచ్చాయి. రెవిన్యూ, విద్యుత్, పెన్షన్లు, పంచాయతీరాజ్, ఉపాధి అవకాశాల గురించిన అర్జీలు ప్రజలు మంత్రికి సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి వాటికి పరిష్కారం కనుగోనాలని, ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు కార్యాలయ సిబ్బంది సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి



పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఏఎంసి చైర్మన్ పి.వి గోపాలరాజు, గజపతినగరం మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, చినకాద గ్రామ టిడిపి నాయకులు మరియు పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ శిరిపూరి నారాయణ మూర్తి రాజు, అధికారులు, అధికార, అనధికార ప్రముఖులు, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వృద్ధికి అవగాహన కార్యక్రమాలు

## - 8 పరిశ్రమల ద్వారా 54 వేల మందికి ఉపాధికి ప్రతిపాదన : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి






**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. దీనికోసం ఈ నెలాఖరులోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. పరిశ్రమల స్థాపనకోసం వచ్చే దరఖాస్తులను సింగిల్ విండో విధానంలో వెంటనే పరిశీలించి, అనుమతులు మంజూరు చేయాలని చెప్పారు. జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం కలెక్టరేట్‌లో శనివారం జరిగింది. జిల్లాలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి జిల్లా యంత్రాంగం తరపున అన్నివిధాలా సంపూర్ణ సహకారం అందించి, వీలైనంత వేగంగా స్థాపించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. భూసేకరణపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటుకు ప్రతిపాదించిన 8 పరిశ్రమల గురించి సమీక్షిస్తూ, వాటికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఆయా శాఖలకు సూచించారు. సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్, స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా లిమిటెడ్, స్టీల్ ఎక్స్చేంజ్ ఎన్‌ఫ్రా లాజిస్టిక్స్ లిమిటెడ్, అన్నమి స్పేస్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ ఇండస్ట్రీస్ పార్క్ లిమిటెడ్, వైశాఖి గ్రోత్ కారిడార్, రుషిల్ డెకర్స్, ఎలైట్లాజిక్స్ ఎగ్జిమ్ ఏజెన్సీ ఇండియా లిమిటెడ్ తదితర కంపెనీలు జిల్లాలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయని, వీటి ద్వారా సుమారు 54 వేల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. వీటి ప్రగతిపై కలెక్టర్ సమీక్షించారు. అలాగే ర్యాంపు కార్యక్రమంలో భాగంగా యువతకు చైతన్యం కల్గించి, పరిశ్రలమ స్థాపనకు ముందుకు వచ్చేవిధంగా కృషి చేయాలని సూచించారు. దీనికోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, నియోజకవర్గ ప్రత్యేకాధికారులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఇ.మురళి, పరిశ్రమలశాఖ ఇన్‌ఛార్జి జి.ఎం ఎం.వి కరుణాకర్, పొల్యూషన్ ఇంజనీర్ సరిత, అగ్నిమాపక అధికారి రాంప్రకాష్, ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, ఎస్‌డిసిలు, ఇతర శాఖల అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి ఆఫీసు ఖాళీ స్థలాన్ని కబ్జా చేస్తున్న గిరిజనేతరులు..

## అధికారులకు పట్టని షెడ్యూల్ ఏరియా చట్టం





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం నడిబొడ్డున భద్రాచలం ఏర్పడిన దగ్గర నుండి జీసీసీకి సంబంధించిన ప్రభుత్వ భూమిని కొంతమంది గిరిజనేతరులు రోడ్డు పక్కన మల్టీపర్పస్ కాంప్లెక్స్ వ్యాపారుల కోసం సునాసయంగా కబ్జా చేసుకుని శుక్రవారం నాడు ఆ యొక్క భూమిని జెసిపితో సదను చేస్తుండగా గోండ్వానా సంక్షేమ పరిషత్ బృందం అక్కడికి వెళ్లి జెసిపిని తక్షణమే వెళ్లగొట్టి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆ స్థలంలో గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు కూడా ఏర్పాటు చేశారని కబ్జాదారులు ఆ బోర్డును పీకేసినా అధికారులు ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఆదివాసులు మాత్రం ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే పంచాయతీ యంత్రాంగం మరియు పోలీస్ యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం మూకుమ్మడిగా దాడి చేసి గుడిసెలను పీకేసి ఆదివాసి నాయకులపై గతంలో భద్రాచలం పట్టణ శివారులో జరిగిందని ఆదివాసి నాయకులపై తప్పుడు కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలంలో విడుదనేతరులు కబ్జా చేసి వ్యాపారాల కోసం ఎల్టిఆర్ 1/70 చట్టానికి వ్యతిరేకంగా బహుళ అంతస్తుల భవనాలు కడుతున్నా ప్రభుత్వ భూములను ఆక్రమించినా భద్రాచలం పట్టణంలో ఉన్న రెవెన్యూ యంత్రాంగం గాని ఐటిడిఓ పిఓ గాని భద్రాచలం సబ్ కలెక్టర్ గాని షెడ్యూల్ చట్టానికి న్యాయం చేయాలనే ఆలోచన లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వజ్జా నరసింహారావు ఆదివాసి అభ్యుదయ గిరిజన సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గోగ్గల రామకృష్ణ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం పినపాక మండల అధ్యక్షుడు కొమరం శ్రీను పాల్గొన్నారు.

# 30న శ్రీ క్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 30వ తేదీ మంగళవారం నాడు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 5 గంటల నుండి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నామని దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సప్త ద్వార దర్శనాన్ని చేసుకొని భక్తులు భగవంతుని అనుగ్రహం పొందాలని కోరారు. ఈనెల 28వ తేదీన అష్టలక్ష్మి దేవాలయంలో భగవద్గీత హెూమం నిర్వహిస్తున్నామని హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర కార్యదర్శి నందివాడ వేణుగోపాల్ పేర్కొన్నారు. అనంతరం మదన్ గుప్తాచే ఆధ్యాత్మిక ప్రవచనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో "వీర బాలల దివస్"

## కార్యక్రమంలో ప్రసంగించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం బిజెపి ఆధ్వర్యంలో వీర బాలల దివస్ కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ముందుగా వీర బాలల చరిత్ర గురించి పిల్లలకి అవగాహన కల్పించి, అనంతరం వీర బాలల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని మాట్లాడుతూ, వీర బాలల వీరోచిత ధైర్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేటికోటి భాస్కరరావు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దొగ్గ దేవుడు బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఏడుకొండలు, మండల ఉపాధ్యక్షులు నల్లి ఆదినారాయణ, మండల కార్యదర్శి తవుడు, కార్యవర్గ సభ్యులు పాపినాయుడు, ఈశ్వరరావు, నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరమణారెడ్డి సేవలు మరువలేనివి : గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్

**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు నియోజకవర్గ చిల్లకూరు మండలం రామారెడ్డిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దివంగత సన్నారెడ్డి వెంకటరమణ రెడ్డి పార్టీకి చేసిన సేవలు మరవలేనివని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. శనివారం రామారెడ్డి పాలెం గ్రామంలో సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో సునీల్ కుమార్, పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మెన్ తానంకి నానాజీలు పాల్గొని వెంకటరమణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కార్మిక, కర్షకులకి, బడుగు బలహీన వర్గాలకు అండగున్న సిపిఐ జెండాకు వందేళ్ళు

## - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ద కాలంగా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కార్మిక కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత సిపిఐకి ఉందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం విజయనగరంలో పి.డబ్ల్యూ మార్కెట్‌లో సిపిఐ శత వార్షికోత్సవం వేడుకలు జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు సిపిఐ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ శత వార్షికోత్సవ సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ పాలకుల నిర్బంధకాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబరు 26న కాన్పూర్ (ఉత్తరప్రదేశ్) గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి గడిచిన 100 ఏళ్ళ కాలంలో ఎన్నో వీరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు, మహత్తర విజయాలకు సీపీఐ ప్రతీకగా నిలిచిందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టులను అరెస్టు చేసి మీరట్ కుట్ర కేసుల్లాంటి అనేక తప్పుడు కేసులు బనాయించి దశాబ్దాల పాటు జైళ్ళలో పెట్టారన్నారు. స్వాతంత్ర్యం తరువాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో పనిచేసిందన్నారు. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మత తత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని,






దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారతదేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు. ఈ విప్లవాత్మక, సాహసోపేతమైన ప్రస్థానం ఇప్పుడు 101వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొని వేలాదిమంది కార్మికులను చైతన్యం చేసి స్వాతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుంది అని ఆయన కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసి ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులు జైలు జీవితం గడిపారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి దేశానికీ సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించి ఆ పోరాటాలతోనే స్వాతంత్రం సాధించిందని అన్నారు. ఇప్పుడు అధికారం చాలయిస్తున్న మతోన్మాద బిజెపి ఆనాడు ఏ ఉద్యమాలు చేయకుండా స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా ఇప్పుడు అధికారం అనుభవిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ మతాల మధ్య చిచ్చుల పెడుతూ దేవుడి పేరుతో పబ్బం గడుపుకుంటూ కులాల పేరుతో గొడవలు పెడుతూ చోద్యం చూస్తుందని ఆయన విమర్శించారు. ఆనాటి నుండి నేటి వరకు ఎర్రజెండా అప్పుడు ఇప్పుడు ఎప్పటికీ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో నిత్యం ప్రజా పోరాటంలో ఉండి, ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన కొనియాడారు. ఏడాది కాలంగా భారతదేశ వ్యాపితంగా జరుగుతున్న సిపిఐ శాతవాసంతాల వేడుకలు ముగింపు సందర్భంగా జనవరి 18 వ తేదీన లక్షలాది మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఖమ్మం జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఆ కార్యక్రమంలో కార్మికులు అందరూ పాల్గొవాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్. నాగభూషణం ముగింపు సందేశంతో కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా నాయకులు సి. హెచ్ చరణ్, హేమంత్, కెల్ల సూర్యనారాయణ, నడిపేన పాపునాయుడు, మజ్జి చిన్న, పతివాడ శ్రీను, చందక శ్రీను మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపేట : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## - మొదటి విడత పల్లె పండుగలో భాగంగా గజపతినగరం నియోజకవర్గంలో రూ.120 కోట్లతో పనులు చేపట్టాం -పల్లె పండుగ 2.0 ద్వారా రూ. 30 కోట్ల పనులకు శాంక్షన్ ఇచ్చాం - ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - గజపతినగరం నియోజకవర్గంలో పురిటి పెంట, కనిమెరక, కోమటిపల్లి ఆర్ఓబి పనులను మంజూరు చేసిన ప్రభుత్వం







**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇందులో భాగంగానే పల్లె పండుగ కార్యక్రమం కార్యక్రమం ప్రారంబించామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమాన్ని పురిటిపెంట గ్రామంలో మంత్రి శనివారం ప్రారంబించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గజపతినగరం మండలం పురిటిపెంటలో రూ.54 లక్షల విలువైన పంచాయతీ రాజ్ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధికి ఆమడ దూరం నెట్టివేసిందని, కూటమి ప్రభుత్వం అభివృద్ధిని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు దగ్గర చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం మౌళిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో కనీస మౌళిక వసతులకు పెద్దపీట వేసి పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ రోడ్లు, సిసి డ్రైన్లు, గోకుల షెడ్స్, స్మశానాల అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిచ్చి ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా చేపట్టామని అన్నారు. పల్లె పండుగలో భాగంగా గజపతినగరం నియోజకవర్గంలో రూ.120 కోట్లతో పనులు ప్రారంభించామని, వీటిలో రూ. అరవై కోట్లకు పైగా పనులు పూర్తయ్యి బిల్లుల చెల్లింపులు దశకు చేరుకున్నాయని అన్నారు. మిగిలిన రూ. అరవై కోట్ల పనులు నిర్మాణ దశలో ఉండగా పల్లెపండుగ 2.0 లో భాగంగా మరో రూ. ముప్పై కోట్ల పనులకు రాష్ట్ర ప్రభుత్వం శాంక్షన్ చేసిందని అన్నారు. పల్లెపండుగ మొదటి విడతలో విజయనగరం జిల్లాలో రూ. 500 కోట్లతో పనులు చేపట్టామని, వీటిలో రూ. 200 కోట్ల పనులు పూర్తయ్యి బిల్లులు జమ చేస్తున్నామని తెలియజేశారు. ఇంత పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజల జీవన విధానం మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెడుతూ హెల్తీ, వెల్తీ ఆంధ్రప్రదేశ్ కోసం ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలియజేశారు. జిల్లాలో ఆర్ & బి శాఖ ద్వారా రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టామని, గజపతినగరం నుంచి మెంటాడ వరకు రోడ్డు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మెరుగైన రవాణా సదుపాయాల తోపాటు, ఆరోగ్యకరమైన జీవన విధానం ఉండాలని మంత్రి అన్నారు. గజపతినగరం నియోజకవర్గంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న పురిటిపెంట, కనిమెరక, కోమటిపల్లి వద్ద నూతనంగా ఆర్ఓబిల నిర్మాణానికి పనులు శాంక్షన్ చేయించి పనులు చేపడుతున్నామని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ.వీ.గోపాలరాజు, పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మక్కువ శ్రీధర్, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు ఎల్.బంగారు నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని, పార్టీ నాయకులు సీరం రెడ్డి రామ్ కుమార్, వైకుంఠం ప్రదీప్ కుమార్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ.వీ రమణమూర్తి, డి.పి చంద్రశేఖర్‌తోపాటు పలువురు కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కరప వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస లక్షార్చన పూజలు







**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రం కరప స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆల యంలో శనివారం ధనుర్మాస లక్షార్చన పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు, లక్ష తులసి అర్చన, లక్ష్మీదేవి అమ్మవారికి కుంకుమార్చన, వెంకటేశ్వర స్వామికి పుష్పార్చన, అభయాంజనేయ స్వామికి సింధూరార్చనలు నిర్వహించారు. ఈ పూజలను వైఖానస ఆగమ పండితులు పెద్దింటి అనంతాచార్యులు, సూర్యనారాయణులు తదితరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్థులు, భక్తుల సహకారంతో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు సాగాయి. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్, ఉమ్మడి గోదావరి జిల్లాల జనసేన కోఆర్డినేటర్ కాట్నం విశాల్ లక్ష్మి, పిఠాపురం పాదయాత్ర అసిస్టెంట్ కమిషనర్ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ దంపతులు ఆలయాన్ని సందర్శించి ధనుర్మాస లక్ష తులసి పూజలో పాల్గొన్నారు. వేణుగోపాల స్వామి, వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి, గోదా దేవిలకు ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ ఈవోలు వడ్డాది సత్తిబాబు, తిరుమల రవితేజ్, అర్చక సంఘం ప్రతినిధులు హనుమంతరావు, సాంబశివరావు ఆలయ మర్యాదలతో అతిథులకు స్వాగతం పలికారు. దర్శనాల అనంతరం అర్చక పండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ కమిటీ భక్తి బృందం ప్రసాదాలు పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి అనంతాచార్యులు, సూర్యనారాయణ, గోపాలకృష్ణ, దీక్షితులు, సత్యమూర్తి పాల్గొని భక్తులకు వేద ఆశీర్వాదం అందించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ అనురాధ







**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పలు మండలాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను మాజీ ఎంపీ చింతా అనురాధ శనివారం పరామర్శించారు. ఉప్పలగుప్తం మండలం వానపల్లిపాలెం పంచాయతీ పరిధిలోని బొర్రాయిపాలెంకు చెందిన వల్లూరి లక్ష్మి మరణించగా లక్ష్మి కుటుంబ సభ్యులను, చీకురుపల్లి నాని మృతి చెందగా నాని కుటుంబ సభ్యులను, గోపవరం గ్రామానికి చెందిన ములపర్తి నరసింహమూర్తి మృతి చెందగా నరసిం హమూర్తి కుటుంబ సభ్యులను, అమలాపురం గెల్లా వారి వీధికి చెందిన కొండేపూడి లక్ష్మి ప్రకాష్ మృతి చెందగా ప్రకాష్ కుటుంబ సభ్యులను, అమలాపురం రూరల్ మండలం కామనుగరువుకు చెందిన దడాల సతీష్ కుమార్ మరణించగా వారి కుటుంబ సభ్యులను, అల్లవరం మండలం మొగళ్ళమూరుకు చెందిన ఆర్.ఎం.పి వైద్యులు కొండమంచిలి శ్రీనివాస్ తల్లి కృష్ణవేణి మృతి చెందగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులను, మొగళ్ళమూరు పంచాయతీ పరిధిలోని గోగువారిపేటకు చెందిన గోగు శాంతమ్మ మరణించగా శాంతమ్మ కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గోగువారిపేటకు చెందిన రొక్కాల అన్నవరం బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న అన్నవరం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబికా శ్రీను, పల్లి చందర్రావు, నక్క చంద్రశేఖర్, నిరుపూడి స్వర్ణకుమారి, వెయ్యేల రమణ, కుంచె బాబులు, కుంకి ఏడుకొండలు తది తరులు ఆమె వెంట ఉన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాధ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# యాత కులస్తుల్లారా..మేలుకోండి

## - ప్రచార పత్రిక విడుదల చేసిన యాతకుల పెద్దలు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** గవర్నమెంట్ వారు జారీ చేసిన జీవో నెం : 1793 తేది 23-9-1970 కులస్తులకు బి.సి. ఎ. గా ప్రభుత్వం పరిగణించింది. గ్రేటర్ విశాఖలో కొన్ని తరాలుగా నివసిస్తున్న యాతకులస్తులారా! మీరు ఆర్థికంగా, సామాజికంగా విధ్య, ఉద్యోగాలలో వెనుకబడి వున్నారు. మీరు యాత కులస్తుల మని చెప్పుకోవడానికి చిన్నతనంగా వుంటుందని భావించి శెట్టి బలిజ అని పిలుపించుకుంటే సంఘంలో గౌరవంగా వుంటుందని భావించారు. ఈ విధంగా పిలుపించుకోవడంలో మీకు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను కోల్పోతున్నారు. యాత కులస్తులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ : ఎం.ఎస్. 1793 తేది 23-09-1970 సీరియల్ నెం: 33 యాత కులస్తులను బి.సి. 'ఎ' గా పరిగణిస్తూ జి.వో. జారీ చేయ డమైనది. ఇప్పటికీ మీరు అన్ని రంగాల్లో వెనుకబడి వున్నారు. ఇప్పటికైనా 'యాతకులస్తులందరూ ఈ విషయాలను గ్రహించాలి. మండల కార్యాలయాల్లో కుల ధృవీకరణ సర్టిఫికేట్లకు దరఖాస్తు చేసుకొనే టప్పుడు మీరు మీ కులం యాతకులం అని నమోదు చేసుకొని బి.సి. 'ఏ' సర్టిఫికేట్ను పొందవచ్చు. మీరు ఎన్నో ఏళ్ళ నుంచి నగరంలో ప్రభుత్వం ఇచ్చిన స్కీమ్ ఇళ్ళల్లో నివసిస్తున్నా మని అధికారులకు తెలియపరచవచ్చు, మీ పిల్లల చదువుల్లో, ఉద్యో గాల్లో బంగారు భవిష్యత్తు కల్పిస్తారని వారికి బి.సి. 'ఏ' సర్టిఫికే ట్లను తీసుకొని మీ పిల్లలను అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుస్తారని ఆశిస్తున్నాము. మీ పిల్లల భవిష్యత్ మీ చేతుల్లోనే వుంది ఎవరికైనా కులధృవీకరణ పత్రం కావలసినవారు సంఘం ప్రతినిధులను సంప్రదించవచ్చును. ఈ కార్యక్రమంలో యాత కుల పెద్దలు పిల్లి నూకరాజు అత్తిలి శంకర్రావు, పిల్లి రమణ, 29వ వార్డు తెలుగుదేశం ప్రెసిడెంట్ గండిపల్లి సతీష్, 31వ వార్డు తెలుగుదేశం ప్రెసిడెంట్ బత్తిన నవీన్, ఈశ్వర్ రావు, మేడిశెట్టి రమణ, దొడ్డి రాజు, పోలవరపు శ్రీనివాస్, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# విజన్ యూనిట్ ప్లాన్ కార్యాలయంలో పలువురి నుంచి అర్జీలు స్వీకరించిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జగదాంబ థియేటర్ వెనుక ఉన్న సూర్యాబాగ్, జోన్ – 4 కార్యాలయంలో మొదటి అంతస్తులో ఉన్న విజన్ యూనిట్ ప్లాన్ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ నియోజక వర్గంలో పలు వార్డుల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడారు. అదేవిధంగా అర్జీలు కొన్ని పరిష్కారం కాగా, పరిష్కారం కాని సంబంధిత అధికారులకు తెలియపరచి వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు. అర్జీలు పెండింగ్లో లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, వివిధ వార్డుల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బస్సుల వేగాన్ని నియంత్రించాలి

## - వేగ నియంత్రణ పాటించకపోతే డ్రైవర్లపై చర్యలు తప్పవు : జిల్లా రవాణాధికారి హెచ్చరిక

**అమలాపురం, (రాజధాని వార్తలు):** వేగంగా నడిపే విద్యాసంస్థల బస్సు డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు హెచ్చరించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం భట్నపాలెం బి.వి.సి ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా సమావేశంలో బివిసి కాలేజ్ బస్సు డ్రైవర్లతో డిటిఓ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఓడలరేవు అల్లవరం రహదారిలో కాలేజీ బస్సులను డ్రైవర్లు అధికవేగంతో నడుపుతున్నారని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మోటార్ వాహనాల నియమ నిబంధనల క్రింద డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేస్తామని జిల్లా రవాణాధికారి హెచ్చరించారు. రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ సాధారణ వేగంతో బస్సులను నడిపి విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానా



లకు చేర్చాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని డ్రైవర్లను డీ.టీ.ఓ హెచ్చరించారు. అనంతరం డ్రైవర్లచే ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కౌశిక్, కళాశాల ప్రిన్సిపాల్, కాలేజీ రవాణా ఇన్ఛార్జ్లు పాల్గొన్నారు.

# వైభవంగా కరపలో హిందూ సమ్మేళనం

**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రం కరప స్థానిక నీలయ్య తోట నక్షత్ర లేఅవుట్లో మండల సహా కన్వీనర్ కొక్కెరమట్ల రామకృష్ణ అధ్యక్షతన ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల పూర్తి సందర్భంగా హిందూ సమ్మేళనం అత్యంత వైభవముగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన యానాం ఖండ పూర్వపు కార్యవాహకుడు రామారావు మాట్లాడుతూ దేశ సేవలో ఆర్ఎస్ఎస్ శత జయంతి పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు ఏర్పాటు అవుతున్నాయని, ఇందులో భాగంగా కరప సంఘ మండలానికి చెందిన 7 గ్రామాల సమ్మేళనం ఇక్కడ జరుగుతోందని తెలిపారు. సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారకుడు పడాల రఘు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో దేవాలయం ఆధారంగా ధర్మ కార్యక్రమాలు జరగాలని కోరారు. ఆధ్యాత్మికవేత్త, అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం పూర్వపు పాలక మండలి సభ్యుడు చాగంటి సూరి బాబు ప్రసంగంలో హిందూ మహిళలు నుదుటి బొట్టు ఉంచుకోవాలంటే ధర్మాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా




మహిళా సహా కన్వీనర్ వాసంశెట్ట సూర్యవతి, మండల మహిళా కన్వీనర్ పేకేటి లక్ష్మీకాంతం, యానాం ఖండ కన్వీనర్ ముమ్మిడి చంటి బాబు, మండల కన్వీనర్ కాద సత్యనారాయణ, పలివేల శ్రీధర్, కాశీ, మౌళి, నున్న అమరావతి తదితరులు, వివిధ గ్రామాల మహిళా కన్వీనర్లు, ధార్మిక జట్టు సభ్యులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan